

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

నాకు కులం లేదు. మతం లేదు. పేదరికమే నా కులం. తెలుగువారంతా నాకులమే. సామాజిక న్యాయం అమలు చేయటంలో తెలుగుదేశం పార్టీకి ఎవరూ సాటిరారు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH


# ధర్మవరం 'కేటు'ని పట్టేసిన గూగుల్

**ఎర్రగుట్ట భూముల ఆక్రమణ**

**కొన్నది 25.38 ఎకరాలే**

**20 ఎకరాలకు పైగా ఆక్రమణ**

**పిత్రార్జితం లోగుట్టు ఏమిటి?**

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6433 | 904 | 5.0300 | 0.0000 | 5.0300 | పట్టా | 0.00 | మెట్ట | వర్షం | 5.0300 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 5.0300 | కొనుగోలు |
| 6434 | 904-ఏ | 2.0300 | 0.0000 | 2.0300 | పట్టా | 0.20 | మెట్ట | వర్షం | 2.0300 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 2.0300 | కొనుగోలు |
| 6435 | 904-సి | 3.0000 | 0.0000 | 3.0000 | పట్టా | 0.20 | మెట్ట | వర్షం | 3.0000 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 3.0000 | పిత్రార్జితము |
| 6436 | 905-2 | 2.4200 | 0.0000 | 2.4200 | పట్టా | 1.42 | మెట్ట | unknown | 2.4200 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 2.4200 | కొనుగోలు |
| 6437 | 908-1 | 5.0000 | 0.0000 | 5.0000 | పట్టా | 2.20 | మెట్ట | వర్షం | 5.0000 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 5.0000 | పిత్రార్జితము |
| 6438 | 909-1 | 4.9000 | 0.0000 | 4.9000 | పట్టా | 2.09 | మెట్ట | వర్షం | 4.9000 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 4.9000 | కొనుగోలు |
| 6439 | 909-2 | 3.0000 | 0.0000 | 3.0000 | పట్టా | 0.00 | మెట్ట | వర్షం | 3.0000 | 3104 | గాలి వసుమతి | గాలి వసుమతి | 3.0000 | కొనుగోలు |



యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మవరం వచ్చిన నారా లోకేష్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎర్రగుట్టను ఆక్రమించా డని ఆరోపణలు చేశారు. గుట్ట పైన ఉన్న 20 ఎకరాలను కబ్జా చేశారని ఆధారాలు కూడా బయట పెడతామని పేర్కొన్నారు దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అమరావతి వద్దనున్న చంద్రబాబు నివాసానికి వెళ్లి సవాల్ చేశాడు. లోకేష్ చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ చేశాడు. ఈ నేపథ్యంలో లోకేశ్ పలు ఆధారాలను బయట పెట్టారు. నిన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సవాల్ చేస్తూ ఎర్రగుట్ట మీద ఉన్న భూముల్ని రైతుల నుంచి కొన్నానని పేర్కొన్నారు. అయితే రికార్డుల ప్రకారం.. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ప్రకారం.. కేతిరెడ్డి తమ్ముడు భార్య గాలి వసుమతి పేరుతో కొన్నది కేవలం 25.38 ఎకరాలు మాత్రమే. అయితే గుట్టపైన మొత్తం 45 ఎకరాలు ఆక్రమణలో ఉంది. మిగిలిన 20 ఎకరాలు మొత్తం కబ్జా చేశారు. గూగుల్ మ్యాప్స్ ఆధారంగా IIలో

# సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతంగా కొనసాగిస్తాం

- నారా లోకేష్ వెల్లడి



**వలంటీర్లు చేసే గోబెల్స్ ప్రచారాలు నమ్మవద్దు**

**యూత్ దెబ్బకి జగన్ అహంకారం తగ్గింది**

**రాష్ట్రాన్ని అడుక్కునే స్థితికి తెచ్చాడంటూ విమర్శ**

**మోటార్లకు మీటర్లు ఉరితాళ్లే**

**అంబేద్కర్ రాజ్యాంగం దమ్మేంటో చూపిస్తా**

**అనంతపురం బహిరంగ సభలో నారా లోకేష్**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతంగా, పారదర్శకంగా అమలుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారని వలంటీర్ల ద్వారా జగన్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన చరిత్ర టిడిపిది అయితే, వాటిని రద్దు చేసిన చరిత్ర వైసీపీది అని లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం లో జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. అనంతపురం విద్యావంతులకు పుట్టినిల్లు. రాజకీయ చైతన్యానికి మారుపేరు అనంతపురం. ఎస్కే యూనివర్సిటీ, సత్యసాయి యూనివర్సిటీ లను పోరాడి సాధించుకున్న చరిత్ర అనంతపురం ప్రజలది. ఎస్కే యూనివర్సిటీలో చదువుకున్న దళిత నేత దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఎదిగారు. ఎస్కే యూనివర్సిటీ లో ప్రొఫెసర్ గా పనిచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా ఎదిగారు. ఎస్కే యూనివర్సిటీ లో చదువుకున్న నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా ఎదిగారు. అంతటి ఘన చరిత్ర ఉన్న అనంతపురంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం అని లోకేష్ చెప్పారు. ఈ రోజు రాష్ట్ర ప్రజలను నేను కొన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటున్నా. జనం జగన్ కి 151 సీట్లు ఇచ్చింది ఎందుకు? నా తల్లి భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా అవమానించడం కోసమా? జనం జగన్‌కి II,IIIలో




నే చెప్పేదేమిటంటే
అయనే మన భవిష్యత్తు!

# 'చంద్రన్న' బహుముఖ వ్యూహాలతో వైసీపీ విలవిల



- నిర్విరామంగా టిడిపి కార్యక్రమాలు
- వైసీపీ నాయకుల అవినీతిని ఎండగడుతున్న లోకేష్
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో 12,13,14 తేదీలలో చంద్రబాబు విస్తృత పర్యటన
- 5,6,7 తేదీలలో టిడిపి జోనల్ సమావేశాలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేషలు అధికార పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. చంద్రబాబు పార్టీ కార్యక్రమాల దూకుడు పెంచారు. లోకేష్ ప్రజాక్షేత్రంలో దూసుకు పోతున్నారు. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకుల అవినీతి పుట్టలు బద్దలు కొడుతూ, సాక్ష్యాధారా లతో ప్రజల ముందుంచుతున్నారు. వారిరువురూ బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ప్రజలతో మమేకం, ప్రత్యర్థులతో పోరాటం, పార్టీ పటిష్టత లపై ఏకకాలంలో దృష్టి సారించారు. నవయువకునిగా నిర్విరామంగా పనిచేస్తున్న చంద్రబాబు వేగాన్ని IIIలో

చైతన్యరథం

# యువగళంతో జనసంద్రంగా మారిన అనంతపురం!

అడుగడుగునా యువనేతకు జననీరాజనం- రోడ్లవెంట బారులు తీరిన యువతీయువకులు - నేడు ఉరవకొండ నియోజకవర్గంలో పాదయాత్ర







అరాచకపాలనపై పోరు సాగించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ అనంతపురంలో చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలతో స్వాగతం పలుకడంతో అనంతపురం జనసంద్రంగా మారింది. అనంతపురంలో ఆరుగంటలపాటు పాదయాత్ర కొనసాగింది. దారిపొడవునా విచిత్ర వేషధారణలు, డప్పుల శబ్దాలు, బాణసంచా మోతలతో పాదయాత్ర హెూరెత్తింది. అనంతపురం ప్రజలు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. అడుగడుగునా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి సమస్య విన్నవించారు. లోకేష్ కు సంఘీభావంగా పెద్దఎత్తున యువకులు, మహిళలు పాదయాత్రలో అడుగులు వేశారు. అనంతపురం విజయనగర్ కాలనీలో నిర్వహించిన యువనేత బహిరంగసభకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. బహిరంగసభ అనంతరం జ్యోతిరావ్ పూలే సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, పవర్ హౌస్ సర్కిల్, బసన్నగుడి, విజయ క్లాత్ సెంటర్, సూర్యనగర్, సప్తగిరి సర్కిల్, చర్చి సర్కిల్, శివరామకృష్ణ సర్కిల్, గవర్నమెంట్ హాస్పటల్, రుద్రంపేట బైపాస్, నూర్ బాషా ఫంక్షన్ హాలు, కళ్యాణదుర్గం సర్కిల్, నారాయణపురం ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ మీదుగా పిల్లిగుండ్ల ఎంవైఎస్ కళ్యాణ మండపం వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది. సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 11గంటలవరకు 7గంటలపాటు అనంతపురం నగరం యువగళం పాదయాత్ర కొనసాగింది.




















# సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతంగా కొనసాగిస్తాం

(మొదటిపేజి తరువాయి)

151 సీట్లు ఇచ్చింది ఎందుకు? లోకేష్ పై ఎస్సి. ఎస్టీ. హత్యాయత్నం కేసులు పెట్టమనా? జనం జగన్ కి 151 సీట్లు ఇచ్చింది ఎందుకు? టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపమనా? రాష్ట్ర ప్రజలంతా ఒక్క సారి ఆలోచించండి మీరు ఓటు వేసింది ఎందుకు? జగన్ చేసింది ఏంటి? అని ప్రశ్నించారు. నేను యువగళం పాదయాత్ర ప్రారంభించక ముందు జగన్ పొగరు పీక్స్ లో ఉంది. పోటుగాడిలా పాదయాత్రని అడ్డుకోవడానికి వచ్చాడు. నేను అప్పుడే చెప్పా సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని. అయినా వినలేదు. యూత్ కొట్టిన దెబ్బకి జగన్ అహంకారం తగ్గింది. చిన్న ఉదాహరణ చెబుతా మొన్నటి వరకూ సింహం సింగిల్ గా వస్తుంది. నా వెంట్రుక కూడా పీకలేరు అన్నాడు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసాడు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధించాడు. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. సింగిల్ గా రండి అని అడుక్కుంటున్నాడు. అయ్యా మీ సీట్లు మీకే నన్ను ఒంటరిని చేసి పోకండి అని బ్రతిమాలుకుంటున్నాడు అని ఎద్దేవ చేశారు. నువ్వు రాజారెడ్డి రాజ్యాంగం పవర్ ఏంటో చూపించావ్. నేను అంబేద్కర్ గారి రాజ్యాంగం దమ్మెంటో చూపిస్తా. ఇది ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా రాబోయే రోజుల్లో చూపిస్తాం అని హెచ్చరించారు. ఎన్నికల ముందు జగన్ వేరు ఎన్నికల తరువాత జగన్ వేరు. ఎన్నికల ముందు నేల జగన్. ఎన్నికల తరువాత గాలి జగన్. నేల జగన్ పాదయాత్ర చేసి ముద్దులు పెట్టాడు. గాలి జగన్ స్పెషల్ ఫ్లైట్ లో తిరుగుతూ ప్రజల్ని హింస పెడుతున్నాడు అని లోకేష్ విమర్శించారు. గాలి జగన్ గారికి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్. డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు అని హెచ్చరించారు. అన్న క్యాంటీన్ కట్. పండుగ కానుక కట్. పెళ్లి కానుక కట్. చంద్రన్న భీమా కట్. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్. ఫీజు రీయింబర్స్మెంట్ కట్. 6 లక్షల పెన్షన్లు కట్. డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం గా జగన్ ని గిన్నిస్ బుక్ లోకి ఎక్కించొచ్చు అని చెప్పారు. టెన్త్ ఫెయిల్ గాలి జగన్ అన్ని రంగాల్లో ఫెయిల్ అయ్యాడు కానీ మూడు రంగాల్లో ఆయన దేశంలోనే నంబర్1 అవి ఏంటో తెలుసా? అప్పులు. గంజాయి. పెట్రోల్.డీజిల్ ధరలు. 12 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అడుక్కునే పొజిషన్ కి తెచ్చాడు. గంజాయి ఎక్స్ పోర్ట్ లో గాలి జగన్ నంబర్ 1. ఆఖరికి తిరుమల లో కూడా గంజాయి అమ్మేస్తున్నాడు గాలి జగన్. ఏకంగా గురజాల లో గంజాయి పండిస్తున్నారు వైసిపి నాయకులు. జగన్ పాలనలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. జగన్ గిట్టుబాటు ధర ఇస్తున్న ఏకైక పంట గంజాయి అని ఆరోపించారు. ఇక పెట్రోల్. డీజిల్ ధరల్లో గాలి జగన్ దేశంలోనే నంబర్1. పక్క రాష్ట్రం కర్ణాటక కంటే ఏపీలో పెట్రోల్. డీజిల్ ధర 12 రూపాయలు ఎక్కువ అని వివరించారు.

**ప్రతి ఏటా జాబ్ నోటిఫికేషన్**

గాలి జగన్ యువత ఆశలను గాల్లో కలిపేసాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్. బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే. విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు అని లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ. అనంతపురం. గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు. గాలి జగన్ మహిళల జీవితాలను తాకట్టు పెడుతున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ. ఎస్సి. ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు అని వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని వెల్లడించారు. గాలి జగన్ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసాడు. జగన్ పరిపాలన లో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్. గోల్డ్ మెడల్. ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. అవి ఏంటో తెలుసా గోల్డ్ మెడల్. ఆంధ్రా గోల్డ్. ప్రెసిడెంట్ మెడల్. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు. మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని హెచ్చరించారు.

**ఉద్యోగులను మోసం చేశారు**

గాలి జగన్ ఉద్యోగస్తులను కూడా దెబ్బేసాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్. 8 టిఎ. డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు అని లోకేష్ విమర్శించారు. బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు గాలి జగన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం అని వెల్లడించారు.

**రంజాన్ శుభాకాంక్షలు**

మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్. రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు. ఈద్గా. ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో. చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలులో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది అని ఆరోపించారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీతో పొత్తు ఉన్నా మైనార్టీలపై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు అని చెప్పారు.

**రాయలసీమకు ద్రోహం**

గాలి జగన్ రాయలసీమ బిడ్డ అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ. మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. హంద్రీనీవా. గాలేరు నగరి ఇలా టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రిలయన్స్. అమరరాజా. జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అని ఆరోపించారు.

**అవినీతి 'అనంతం'**

ఇప్పటి వరకూ తిరిగిన నియోజకవర్గాల్లో ఒక ఎమ్మెల్యే కి ఒక పేరు మాత్రమే పెట్టాను. కానీ ఇక్కడ ప్రజల కోరిక మేరకు మూడు పేర్లు పెట్టక తప్పడం లేదు.

మీ ఎమ్మెల్యే గారి పేరు అనంత వెంకటరామిరెడ్డి. ఆయన అవినీతి అనంతం.

ఆయన్ని ఇక్కడ ముద్దుగా చేతగాని ఎమ్మెల్యే. కమిషన్ ఎమ్మెల్యే 9 నంబర్స్ ఎమ్మెల్యే అంటారట అని లోకేష్ విమర్శించారు. ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదు కాబట్టి చేతగాని ఎమ్మెల్యే. ప్రతి దాంట్లో కమిషన్ తీసుకుంటాడు కాబట్టి కమిషన్ ఎమ్మెల్యే. ఇక ఎవరు వెళ్లి సహాయం చెయ్యమని అడిగినా తన ఫోన్లో 9 నంబర్లు కొట్టి ఫోన్ మాట్లాడినట్టు నటిస్తాడు అంట అందుకే 9 నంబర్స్ ఎమ్మెల్యే. అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని గాలి జగన్ హామీ ఇచ్చారు. అయితే నాలుగేళ్లు గడిచిన దాని ఊసే ఎత్తడం లేదు. ఎమ్మెల్యే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సాధిస్తామని చెప్పారు. కానీ ఉన్న డ్రైనేజీలో మురుగు కూడా తీయడం చేతకావడం లేదు. అందుకే ఆయన్ను చేతకాని ఎమ్మెల్యే అంటారు అని వివరించారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచి రెగ్యులైజేషన్ చేస్తామని గతంలో గాలి హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెగులరైజేషన్ మాట దేవుడెరుగు. ఉన్న జీతాలను కూడా కట్ చేశాడు. రిస్క్ అలవెన్సులు, హెల్త్ అలవెన్సులు ఆపేసాడు. పిఎఫ్ డబ్బులు చెల్లించడం లేదు. ఆఖరికి రోడ్లు ఊడ్చడానికి చీపుర్లు కూడా ఇవ్వడం లేదు. పారిశుద్ధ కార్మికులు సొంత డబ్బులు పెట్టి చీపుర్లు. సేఫ్టీ పరికరాలు కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు అర్బన్ లింక్ రోడ్డును టిడిపి హయాంలోనే మంజూరు చేయించాం. అప్పట్లో కేంద్రమంత్రి గడ్కరీకి ఒప్పించి రోడ్డు శాంక్షన్ చేయించాం. అర్బన్ లింక్ రోడ్డు నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తన జేబు నింపుకోవడం కోసం ఉపయోగించుకున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ నుంచి 10 కోట్ల రూపాయలు కమిషన్ తీసుకున్నారు. దీంతోపాటు రోడ్డు విస్తరణలో తమకు అనుకూలంగా ఉండే వారి ఇళ్లు. షాపులు పోకుండా రోడ్డును అష్టవంకరలు తిప్పారు. సప్తగిరి సర్కిల్ వద్ద రోడ్డును పరిశీలిస్తే ఒకే దగ్గర నాలుగైదు వంకరలు తిరిగింది. ఇదంతా తమ అనుచరులు తమ నాయకుల ఆస్తులు పోకుండా ఉండడం కోసం ఎమ్మెల్యే చేసిన అరాచకం. ఇదే కాకుండా రోడ్డు విస్తరణలో షాపులు ఇల్లు పోకుండా ఉండడం కోసం యజమానుల నుంచి కోట్లల్లో వసూలు చేశారు. ఈయన అరాచకాలపై ఓ రిటైర్డ్ ఏఎస్పీ సీఎం జగన్ కు లేఖ కూడా రాసారు అని వివరించారు. గతేడాది అనంతపురం నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రెండు వేల ఇల్లు నీట మునిగాయి. దీనికి ప్రధాన కారణం ఏంటో తెలుసా? నగరం మధ్యలో వెళ్లే వాగులు వంకల్ని వైకాపా నాయకులు కబ్జా చేసి ఇళ్లు కట్టేశారు. 40 అడుగులు ఉండాల్సిన నడిమి వంక 10 అడుగులకు కుదించుకుపోయింది. దీనివల్ల వరదలు వంకను రెండు వైపులా ఉన్న కాలనీలను ముంచెత్తింది. భవిష్యత్తులో ఇలాంటి వరదలు వస్తాయని ముందే ఊహించి టిడిపి హయాంలో నడిమి వంకకు రెండువైపులా రక్షణ గోడ నిర్మాణాన్ని చేపట్టాం. సగం పనులు పూర్తయ్యాయి. అప్పట్లో రక్షణ గోడ పూర్తి కాకుండా ఈ వైకాపా నాయకులు అడ్డుపడ్డారు. ఇప్పుడు తీరా వరదలు వచ్చి ఊరంతా మునిగిపోయిన తర్వాత ఇప్పుడు రక్షణ కూడా నిర్మిస్తామని కబుర్లు

III లో

చైతన్యరథం

# జె టాక్స్ బెడద లేకుండా చేస్తాం

- ఆర్యవైశ్యులకు నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే జె టాక్స్ బెడద లేకుండా స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితులు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం లోని బసవన్న గుడివద్ద ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ను బలోపేతం చేసి వ్యాపారాలకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులపై దాడుల నిరోధానికి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సామాజికవర్గ ప్రముఖుడు డూండీ రాకేష్ పై పలు తప్పుడు కేసులు నమోదు చేయడమేగాక తెనాలి, బంగారుపాళ్యం ప్రాంతాల్లో దాడిచేసి కొట్టారు అని ఆరోపించారు. ఇటీవల తెనాలిలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోని ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన కౌన్సిలర్ యుగంధర్ పై దాడికి తెగబడ్డారన్నారు. వైసిపి అరాచకాన్ని ప్రశ్నించిన సుబ్బారావు గుప్తాపై ఒంగోలులో గంజాయికేసు బనాయించి జైలులో పెట్టారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇదివరకెన్నడూ లేనివిధంగా ఆర్యవైశ్యులపై దాడులు పెరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురు వైశ్యులు హత్యకు గురికాగా, 37చోట్ల దాడులు జరిగాయి. జగన్ అధికారంలో వచ్చాక ఆరుగురు ఆర్యవైశ్యులు హత్యకు గురికాగా, 37 ప్రాంతాల్లో దాడులు జరిగాయి అని వివరించారు.

# ఎస్సీ, ఎస్టీ పథకాలు పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించి వైసీపీ రద్దు చేసిన పథకాలు అన్నింటినీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం అంబేద్కర్ సర్కిల్ లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గీయులు లోకేష్‌ను కలిసి సమస్యలపై విన్నవించారు. టిడిపి అధికారంలోకి రాగానే అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, స్టడీ సర్కిల్ లను పునః ప్రారంభిస్తామని లోకేష్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లలో చిన్న పరిశ్రమల దారులకు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీలపై తీవ్రమైన అణచివేత కు పాల్పడుతున్నారు అని ఆరోపించారు. ఎస్సీల కోసం నిర్దేశించిన 27 పథకాలను రద్దు చేశాడన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే దళితులు, గిరిజనులపై దాడులకు తెగబడుతు న్నారు అని ధ్వజమెత్తారు. గత 4 ఏళ్లలో రూ. 28 వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్, రూ. 5,400 కోట్లు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి, ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి లేకుండా చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ లను బలోపేతం చేసి విరివిగా నిధులు కేటాయిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతంగా కొనసాగిస్తాం

(II తరువాయి)

చెబుతున్నారు. రక్షణ గోడ నిర్మాణానికి 45 కోట్లు కేటాయిస్తామని గాలి జగన్ చెప్పి ఆరు నెలలు పూర్తయినా ఇప్పటివరకు పనులు మొదలు పెట్టలేదు అని చెప్పారు. అనంతపురం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తానని 10 ఏళ్ల క్రితం ఈ వెంకట్రామిరెడ్డి హామీ ఇచ్చాడు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటిపోయింది. రింగ్ రోడ్డు ఎక్కడ కట్టాడో కనిపించడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో లేబర్ కాంట్రాక్టర్ నుండి ప్రతి నెలా ఐదు లక్షల ముడుపులు తీసుకుంటున్నాడు కమిషన్ ఎమ్మెల్యే. టీడిపి హయాంలో 6 వేల టిడ్కో ఇళ్ళు నిర్మాణం చేపట్టాం. వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వకుండా వేధిస్తున్నారు మీ కమిషన్ ఎమ్మెల్యే అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**టిడిపి హయాంలోనే అభివృద్ధి**

అనంతపురం టిడిపి హయాంలో మాత్రమే అభివృద్ధి చెందింది. 91 కోట్లతో పైపులైను, 11 రిజర్వాయర్లు నిర్మాణం చేసి మరో 20 ఏళ్ళ అనంతపురం నగరానికి నీటి సమస్య లేకుండా చేసాం. సంజీవరెడ్డి స్టేడియం ని అభివృద్ధి చేసాం. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసింది టిడిపి. నగరంలో పేదలకు ఇళ్ళు కట్టింది, రోడ్లు వేసింది, మొక్కలు నాటింది కూడా టిడిపి హయాంలోనే అని లోకేష్ వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేసి సిటీ ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మారుస్తాం. టిడిపి అధికారంలోకి రాగానే 12 వేల టిడ్కో ఇళ్ళు పంపిణీ చేస్తాం. కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. గుత్తి రోడ్ లోని డంపింగ్ యార్డ్ ను మరో ప్రాంతానికి తరలిస్తాం. నగరంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# ధర్మవరం 'కేటు'ని పట్టేసిన గూగుల్

(మొదటిపేజి తరువాయి)

కేతిరెడ్డి ల్యాండ్ ను కొలవగా 45.47 ఎకరాలుగా చూపిస్తోంది. మిగిలిన 20 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చింది. దమ్ముంటే అందరి సమక్షంలో ఎర్రగుట్టపై ఉన్న భూమిని కొలిపించే దమ్ము ఉందా కేతిరెడ్డి. ఎర్రగుట్టపై సర్వే నంబర్లు 904, 905, 908, 909 లో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తమ్ముడి భార్య గాలి వసుమతి పేరుతో రైతుల నుంచి భూములు కొన్నట్టు రికార్డులో ఉంది. మొత్తం రైతుల నుంచి 25.38 ఎకరాలు కొన్నట్టు రికార్డుల్లో ఉంది. అయితే ఇందులో 8 ఎకరాలు పిత్రార్జితంగా వచ్చినట్లు రికార్డులో ఉంది. కర్నూలుకు చెందిన గాలి వసుమతికి ఇక్కడ వంశపారపరంగా భూములు ఎలా సంక్రమించాయి. ఇది ఒక కోణం అయితే మొత్తం రికార్డుల ప్రకారం కేతిరెడ్డి కుటుంబం కొనుగోలు చేసింది కేవలం 25.38 ఎకరాలు మాత్రమే. అయితే ఎర్రగుట్టపై మొత్తం 45.47 ఎకరాలు ఆక్రమించుకొని విలాసమం తమైన ఫామ్ హౌస్, తోటలు, బోటింగ్ లాంటివి ఏర్పాటు చేసుకున్నాడు. కేతిరెడ్డి అక్రమాన్ని గూగుల్ మ్యాప్ పట్టించింది. గూగుల్ మ్యాప్ ద్వారా కేతిరెడ్డి స్వాధీనంలో ఉన్న భూమిని కొలువగా 45.47 ఎకరాలు చూపిస్తోంది. రికార్డుల్లో 25.38 ఎకరాలు మాత్రమే ఉంది. మిగిలిన 20 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చింది? దీనికి ఏం సమాధానం చెప్తావు కేతిరెడ్డి? అధికారులు అబద్ధం చెప్పిన గూగుల్ అబద్ధం చెప్పదుగా.

# 'చంద్రన్న' బహుముఖ వ్యూహాలతో వైసీపీ విలవిల

(మొదటిపేజి తరువాయి)

అందుకోలేక పార్టీ శ్రేణులు ప్రయాస పడుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులపై మున్నన్నడూ లేని రీతిలో తీవ్ర స్థాయిలో చేస్తున్న విమర్శలు పదునెక్కాయి. హెచ్చరికలు ఘాటెక్కాయి. వాటికి లోకేష్ పోరాట పటిమ తోడు కావడంతో అధికార పార్టీకి ఊపిరి సలపటం లేదు. చంద్రబాబు సైతం నిర్విరామంగా కార్యక్రమాలు రూపొందించుకొని, ప్రజలతో మమేకం అవుతున్నారు. దానికి కొనసాగింపుగా ఎక్కడికక్కడ పార్టీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి చోటా పదునైన విమర్శలతో అధికార పార్టీపై విరుచుకు పడుతున్నారు. తీవ్రస్థాయిలో చేస్తున్న హెచ్చరికలు రాజకీయ ప్రత్యర్థులు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఏడు పదుల పైబడి వయసున్న చంద్రబాబు నవయువకునిలా పార్టీ శ్రేణులను పరుగులు పెట్టిస్తున్నారు. చంద్రబాబు వేగాన్ని అందుకునేందుకు పార్టీ శ్రేణులు నానా ప్రయాస పడుతున్నప్పటికీ, ఆయన వైఖరిలో వచ్చిన మార్పు వారిని ఆనంద డోలికల్లో తేలియాడేలా చేస్తోంది. చంద్రబాబులో సరిగ్గా ఈ విధమైన మర్పునే పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కర్నూలు, గోదావరి, గుంటూరు, విజయనగరం, నెల్లూరు జిల్లాలలో వరుసగా పర్యటించిన చంద్రబాబు విరామం లేకుండా ప్రతిచోటా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు, వివిధ కులాలు, చేతివృత్తుల వారి సదస్సులు నిర్వహించారు. ఈనెల12,13,14 తేదీలలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా జోనల్ సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులు పనితీరును సమీక్షిస్తున్నారు. ఇప్పటివరకు జోన్ 1 ఏలూరు, జోన్ 2 అమరావతి లలో సమీక్షలు పూర్తి చేశారు. ఈనెల 5 న విశాఖ, 6న కడప, 7న నెల్లూరు లలో జోనల్ సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రతి చోటా రానున్న ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. అదేసమయంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా శాసనసభ్యులు, పార్టీ ఇంచార్జిలతో ముఖాముఖి నిర్వహించి అసమ్మతులు రూపుమాపే ప్రయత్నం చేస్తున్నారు. బాగా పనిచేయక పోతే టిక్కెట్‌కు భరోసా ఇవ్వలేమన్న సంకేతాలు ఇస్తున్నారు. ఎన్నికలు ఏ క్షణంలో జరిగినా అందుకు సంసిద్ధంగా వుండేలా శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల సామాన్య ప్రజానీకంలో రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నట్టు అంతర్గత సర్వేలలో తేటతెల్లం అవుతున్నది. పార్టీ మరింత బలం పుంజుకోవాలని భావిస్తున్న చోట నాయకులకు ప్రత్యేక కార్యాచరణ ఇస్తున్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్న పట్టుదల అన్నివర్గాలలో ద్యోతకమవుతుంది.

# వెదురు సొసైటీలు పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెదురు సొసైటీలను పునరుద్ధరించి వెదురు కొనుగోలుకు సబ్సిడీలు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం సూర్యనగర్ లో మేదర సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి వారి సమస్యల గురించి విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బిసిల వెన్నెముక విరిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మేదర్లు వస్తువులను విక్రయించుకునేందుకు ఎగ్జిబిషన్లలో స్టాళ్లు కేటాయిస్తాం. మేదర్లు తయారుచేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఆర్డీటి కార్యాలయాన్ని సందర్శించిన లోకేష్







అనంతపురంలోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సందర్శించారు. ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి లోకేష్ నివాళులర్పించారు. విన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్ కి లోకేష్ నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆర్డిటి కార్యాలయంలోకి విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మాంచు ఫెర్రర్, ఆయన సతీమణి విశాల ఫెర్రర్ లు లోకేష్ ను ఆహ్వానించారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డిటి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం అని లోకేష్ ప్రశంసించారు. 1969లో ఎన్నో అవమానాలు ఎదురైనా పేదలకు సేవలు అందించాలనే ధృడ సంకల్పంతో విన్సెంట్ ఫెర్రర్ గారు చేసిన కృషి చరిత్ర లో ఎప్పటికీ నిలిచిపోతుందని లోకేష్ పేర్కొన్నారు. ఆర్డిటి రాయలసీమ వ్యాప్తంగా 3 వేల గ్రామాల్లో సేవలు అందిస్తుందని చెప్పారు. ఆసుపత్రులు నిర్మాణం, ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య వైద్యం, చెక్ డ్యాం ల నిర్మాణం, గ్రామాల్లో త్రాగునీటి సదుపాయం ఇలా ఆర్డిటి అనేక సేవలు అందిస్తుందని అభినందించారు. వేల కోట్లు ఖర్చు చేసి పేదలకు సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సహాయం పొందని కుటుంబం అంటూ లేదని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డిటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పనిచేస్తామని వెల్లడించారు. గ్రామస్థులకు ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కల్పన కోసం ఆర్డిటి సేవలు వినియోగించుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు. యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తామని చెప్పారు. మహిళల పట్ల ఉన్న చులకన భావం పోగొట్టేలా మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడం కోసం ఆర్డిటి ఎంతో కృషి చేస్తుందన్నారు.. ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల అభివృద్ధి కోసం ఆర్డిటి తో కలిసి పనిచేయాలని అనుకుంటున్నామని లోకేష్ తెలిపారు.

# రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు కొర్రీలు లేకుండా అమలు

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలకు ఏవిధమైన కొర్రీలు లేకుండా అమలుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం పవర్ హౌస్ సర్కిల్ లో ముస్లిం మైనారిటీలు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ మైనారిటీల స్వావలంబనకు ఇస్లామిక్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి ఆర్థికంగా చేయూతనిస్తామని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు కల్పిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇదివరకెన్నడూ లేనివిధంగా గత నాలుగేళ్లుగా ముస్లిం మైనారిటీలపై వేధింపులు, దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీలకు చెందాల్సిన రూ. 5,500 కోట్ల సబ్ ప్లాన్ నిధులు జగన్ ప్రభుత్వం దారిమళ్ళించిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10మంది మైనారిటీలు హత్యకు గురికాగా, 40మందిపై దాడులు జరిగాయని చెప్పారు.





# సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకులకు న్యాయం

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకి సామాజిక వర్గీయులకు పూర్తి న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం జ్యోతిరావు పూలే సర్కిల్ లో రజక, వాల్మీకి సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో రజకుల తో పాటు బీసీలకు జగన్ తీవ్ర అన్యాయం చేశాడన్నారు. నిధులు, విధులు లేని కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి వారిని మోసపుచ్చాడని ఆరోపించారు. టిడిపి హయాంలో ఆదరణ పథకం క్రింద రజకులు కు వాషింగ్ మెషిన్ లు అందజేసినట్లు చెప్పారు. తిరిగి అధికారంలోకి రాగానే వాషింగ్ మెషిన్ లతో పాటు నెలకు 500 యూనిట్ లు ఉచిత విద్యుత్ అందజేయగలమని హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే అసంపూర్తిగా వదలి వేసిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను పూర్తి చేస్తామని వెల్లడించారు. రజకులకు దామాషా పద్ధతిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రజకులకు అధునాతన పద్ధతులు తో సమీకృత దోబీ ఘాట్ లు నిర్మిస్తామని తెలిపారు.

# నాయీబ్రాహ్మణులకు చేయూత నిస్తాం

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే నాయీబ్రాహ్మణులకు సామాజిక, ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం సప్తగిరి సర్కిల్ లో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవాసంఘం ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. క్షౌరవృత్తిదారులు, వాయిద్య కళాకారుల్లో 45ఏళ్లు నిండినవారికి పింఛను మంజూరు చేయాలని, అనంతపురం అర్బన్ పరిధిలో నాయీబ్రాహ్మణుల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 20సెంట్ల స్థలాన్ని మంజూరు చేయాలని, నాయీబ్రాహ్మణులు హెయిర్ సెలూన్లు ఏర్పాటుచేసుకునేందుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ప్రముఖ దేవాలయాల్లో పనిచేసే క్షురకులను పర్మినెంట్ చేయాలని, అనంతపురం జిల్లాలో పంచాయితీలు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో నాయీబ్రాహ్మణులకు షాపులు కేటాయించాలని, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు ఉచితంగా 500 యూనిట్ల విద్యుత్ కేటాయించాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. క్షౌరవృత్తిదారులు, నాయీబ్రాహ్మణులకు పరికరాల కొనుగోలు, సెలూన్ల ఏర్పాటుకు విరివిగా సబ్సిడీరుణాలు మంజూరు చేస్తామని, అవకాశమున్న చోట్ల పంచాయితీ, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో షాపులు కేటాయిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# 'ఆసరా' పేరుతో నిలువునా ముంచిన జగన్: ఆచంట సునీత

ఆసరా పేరుతో జగన్మోహన్ రెడ్డి కోటి14లక్షల మంది డ్వాక్రామహిళలకు టోకరావేశాడని, అధికారంలోకి రాకముందు డ్వాక్రామహిళల్ని ఉద్ధరిస్తాను. వారిరుణాలన్నీ మాఫీచేస్తానని హామీ ఇచ్చిన జగన్, 4ఏళ్ల పాలనలో వారిని నిలువునా వంచించాడని, ఆసరా సాయం అందించాల్సి వస్తుందని లబ్ధిదారుల సంఖ్యను 79లక్షలకు కుదించాడని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్రఅధ్యక్షురాలు శ్రీమతి ఆచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. "జగన్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే డ్వాక్రామహిళలకు నాలుగువిడతల్లో చేస్తానన్న రుణమా ఫీ ఎందుకుచేయలేదు? సెప్టెంబర్లో నొక్కాల్సిన 3వ విడత రుణమాఫీ బటన్ మార్చిలో నొక్కా రు. బటన్ నొక్కాక డ్వాక్రామహిళలకు ఖాళీచెక్కులిచ్చి వారిని ఘోరంగా అవమానించారు. ముఖ్యమంత్రి డ్వాక్రా అక్కచెల్లెమ్మలను ఉత్తుత్తి బటన్ నొక్కుళ్లతో అవమానిస్తుంటే, మంత్రి ధర్మాన వారిని ఉద్దేశించి మాట్లాడిన మాటలు సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉ న్నాయి. మంత్రి వ్యాఖ్యలు వైసీపీప్రభుత్వ నిరాశానిస్పృహలకు అద్దంపడుతున్నాయి. డ్వాక్రామహిళల్ని పనికిమాలినవాళ్లు అన్న మంత్రిధర్మానే పనికిమాలినవాడు. జగన్మోహన్ రెడ్డి తనఇంట్లో సొమ్మేమైనా డ్వాక్రామహిళలకు ఇస్తున్నారా అని డ్వాక్రా మ హిళలు అంటున్నారని, డబ్బులు తీసుకుంటూ కూడా పనికిమాలిన ఆడవాళ్లు పనికిమాలి న విధంగా మాట్లాడుతున్నారని పనికిమాలినమంత్రి అనడాన్ని తీవ్రంగా తప్పుపడుతు న్నాం. వైసీపీప్రభుత్వం, జగన్ నిజంగా డ్వాక్రామహిళలను ఉద్ధరించి ఉంటే, మంత్రిధర్మాన అలా ఎందుకు మాట్లాడారు?



తనసభనుంచి డ్వాక్రామహిళలు వెళ్లిపోతుంటే, మంత్రి పోలీసు ల్ని హెచ్చరించి, వారిసాయంతో ఆడవాళ్లను ఎందుకు అడ్డుకున్నాడు? మంత్రివ్యాఖ్యలు, ప్రభుత్వ ఫ్రస్టేషన్ కు నిదర్శనమనే చెప్పాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి పట్టం కట్టడంతో మంత్రులు, వైసీపీఎమ్మెల్యేలు అసహనానికి గురవుతున్నారు. గతంలో లక్ష్మారెడ్డి అనే వైసీపీ సర్పంచ్ డ్వాక్రామహిళలు ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్నారన్నాడు. డ్వాక్రామహిళలు అన్నదానిలో తప్పేమిటో మంత్రిధర్మాన చెప్పాలి. ప్రజలనుంచి పన్నుల రూపంలో వసూలుచేస్తున్నదానిలో కొంత తనఖజానాలో వేసుకొని, మిగిలింది బటన్ నొక్కు ళ్లపేరుతో ప్రజలకు ఇస్తున్న జగన్ ని ఎవరూ ఏమీ అనకూడదా? డ్వాక్రామహిళలు అన్నదానిలో తప్పేముందో మంత్రిధర్మాన సమాధానం చెప్పాలి. డ్వాక్రా మహిళలకు అయినా, ప్రజలకు అయినా జగన్మోహన్ రెడ్డి తనఇంట్లో సొమ్ము ఇవ్వడంలేదు. ప్రజలు కట్టేపన్నులసొమ్ములో కొంత తనఖజానాలో వేసుకొని, మిగిలింది ప్రజలకు పప్పు బెల్లాల్లా పంచుతున్నారు. ఆసరాపేరుతో డ్వాక్రామహిళల్ని ఉద్ధరించామని పాలాభిషేకాలు చే సుకుంటున్నవారు, మహిళల్ని బెదిరించి, భయపెట్టిసభలకు ఎందుకు తరలిస్తున్నారో సమా ధానం చెప్పాలి. మంత్రి మొదలు, వైసీపీ సర్పంచ్ వరకు డ్వాక్రామహిళల్ని హేళనచేయడమే నా జగన్ వారికి ఇస్తున్న గౌరవమర్యాదలు?సభలు, సమావేశాలకు రాకుంటే రుణాలుఇవ్వం.. పథకాలు నిలిపేస్తాం.. ఆర్థిక సాయం ఆపేస్తామని బెదిరించడమేనా జగన్, అతని ప్రభుత్వం డ్వాక్రామహిళల్ని గౌరవిస్తున్న విధానం? డ్వాక్రా మహిళల్నిమంచి పారిశ్రామికవేత్తలుగా మార్చి, వారిని బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటి వారిపక్కన చంద్రబాబు కూర్చోబెడితే, జగన్ వారి పొదుపుసొమ్ముని కూడా లాక్కొని, వారిని ఉద్ధరిస్తున్నట్టు కబుర్లు చెబుతున్నాడు. 10లక్షలు, 20లక్షల రుణాలిస్తున్నట్లు చెబుతూ వారిని వంచించారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రాసంఘాలకు సున్నావడ్డీకి రూ.3లక్షలవరకు రుణం ఇస్తే, జగన్ దాన్ని రూ.5లక్షలు చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాటమార్చి వారిని మోసగించాడు. జగన్ అతని ప్రభుత్వం డ్వాక్రాసంఘాల్ని జనాల్ని సభలకు తరలించే సంఘాలుగా మార్చింది. ధర్మాన ప్రసాదరావు సభనుంచి బయటకు వెళ్లకుండా గేట్లకు తా ళాలు వేసినా మహిళలు ఉన్నారా? వైసీపీసభలు సమావేశాలకు రాకపోతే రుణాలుఇవ్వమ ని, ఆర్థికసాయంచేయమని బెదిరిస్తున్నా మహిళలు వస్తున్నారా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారి టీ మహిళలకు న్యాయంచేస్తానన్న జగన్, వారికి ఏం లబ్ధిచేకూర్చాడో చెప్పాలి. జగన్ చేస్తు న్న డ్వాక్రామహిళల రుణమాఫీ 5లక్షలు, 10లక్షల రుణం తీసుకున్న సంఘాలకే వర్తించింది తప్ప, 3లక్షలు, 2లక్షలరుణం తీసుకున్న చిన్నచిన్నసంఘాల వారికి ఉపయోగపడటం లేదు. జగన్ అధికారంలోకి వచ్చేనాటికి డ్వాక్రామహిళల రుణమాఫీ రూ.27వేలకోట్లు ఉంటే, దాన్ని రూ.25వేలకోట్లకు తగ్గించాడని ఆమె అన్నారు.

# కేతిరెడ్డి అవినీతి, అక్రమాల గుట్టు విప్పుతాం: పరిటాల శ్రీరామ్

"ధర్మవరంలోని గుర్రాలకోటపై బ్రహ్మాండమైన ప్యాలెస్ కేతిరెడ్డి నిర్మించుకున్నాడు. స్థానిక వైసీపీఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అక్రమాలు, అవినీతిపై టీడీపీయువనేత లోకేశ్ మాట్లాడితే, సదరు శాసనసభ్యుడు ఉలిక్కిపడ్డాడు. కేతిరెడ్డి మామూలుగా చాలా కూల్ గా ఉంటారు. ఆయన అవినీతిని బయటపెట్టేసరికి టెన్షన్ పడుతున్నారు. ఈరోజు కాకుంటే, రేపు, లేకపోతే మున్ముందు కేతిరెడ్డి అవినీతిని తాము ఆధారాలతో సహా బయపెట్టే తీరుతాం . జగన్మోహన్ రెడ్డిలాగా చంద్రబాబు అవినీతిసొమ్ముతో ప్యాలెస్ లు నిర్మించుకోలేదని కేతిరెడ్డి తెలుసుకోవాలి. చంద్రబాబుగారు నివాసముండే ఉండవల్లి ఇల్లు అద్దె ఇల్లు. మాజీముఖ్యమంత్రి, టీడీపీ అధినేత అంతపెద్ద ఇంటిలో ఉండాల్సిన అవసరం ఉంది. పార్టీపరమైన సమావేశాలు, నేతలతో భేటీలు జరపడానికి ఆయనకు ఆమాత్రం ఇల్లుఉండకూడదా అని కేతిరెడ్డిని ప్రశ్నిస్తున్నాం. కరకట్టపై నిర్మించిన నిర్మాణాలన్నింటికీ జగన్మోహన్ రెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డే అనుమతి ఇచ్చారనే వాస్తవాన్ని కేతిరెడ్డి గ్రహించాలి. చంద్రబాబు గారు నెలానెలా అద్దెకడుతూ ఉండే ఇంటిని, కేతిరెడ్డి తనకబ్జాల ఇంటితో పోలిస్తే ఎలా? టీడీపీప్రభుత్వంలో కోట్లమంది ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిన ప్రజావేదికను జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగా నే కూల్చేసింది. దానిపక్కనే చంద్రబాబుగారి నివాసం. ఆ నివాసం అక్రమ కట్టడం అయితే దాన్నెందు కు కూల్చలేదు? చంద్రబాబుగారిని అమరావతిలో ఉండకుండా చేయడానికి జగన్ అతని ప్రభుత్వం ప్రకాశం బ్యారేజ్ లో పరిమితికి మించి నీళ్లు నిల్వచేసింది. చంద్రబాబు ఏమీ జగన్మోహన్ రెడ్డిలా అవి నీతిసొమ్ముతో భారీ ప్యాలెస్ లు నిర్మించుకోలేదనే వాస్తవాన్ని కేతి రెడ్డి తెలుసుకోవాలి. తనఆస్తులు, భూముల్ని బినామీలపేరుతో పెట్టి, తనకు ఏమీలేవనిచెప్పడం కేతిరెడ్డికి అలవాటే. కేతిరెడ్డి కొన్నభూమి ఎంత.. ఆక్రమించుకున్నది ఎంత? అనేది ఆయనే సర్వే చేయించి, వాస్తవాలు ప్రజలముందు పెట్టాలి. గుర్రాలకోటపై కేతిరెడ్డి నిర్మించిన భారీభవనంపై



ఆయనే స్పందించాలి. దాని వీడియో తీసి తాము ధర్మవరం ప్రజలముందు ఉంచితే కేతిరెడ్డి ఎందుకు ఉలిక్కిపడ్డాడు? 25ఎకరాలు తా నుకొని ఫామ్ హౌస్ కొట్టుకున్నానని కేతిరెడ్డి చెబుతున్నారు. ఎమ్మెల్యే అయినంత మాత్రాన విలాసవంతమైన జీవితం గడపాలని కేతిరెడ్డి అనుకోవడం సరైందేనా? ఆయనకు ఫామ్ హౌస్ లు కట్టుకోవాలన్న కోరిక ఉంటే, తనసొంత ఊరిలో కట్టుకోవచ్చు. అక్కడ ఆయన జీవితం 10ఎకరాలతో మొదలైంది. నేడు వందలఎకరాలు ఎలావచ్చాయో కేతిరెడ్డే చెప్పాలి. నిజంగా కేతిరెడ్డి అతి తక్కువ సమయంలో ఇన్నివేలకోట్లు ఎలా సంపాదించాడు? ధర్మవరం చుట్టుపక్కల వందలఎకరాలు ఎలావచ్చాయి? బినామీలపేర్లతో ఆస్తులుపెట్టిన కేతిరెడ్డి, ఎన్నికల అఫిడవిట్లో ఏమీలేవని చెబుతున్నాడు. 27.38ఎకరాల భూమి తానుకొన్నట్లు కేతిరెడ్డి చెబుతున్నాడు. కానీ వాస్తవంలో మాత్రం 45 ఎకరాలు అన్యాక్రాంతమైంది. ఆ భూమికి సంబంధించిన పత్రాలు కూడా దొరక్కుండా చేశారు. గాలి వసుమతి (కేతిరెడ్డి తమ్ముడి భార్య) కర్నూలుజిల్లా బనగానపల్లెకు చెందిన మహిళ. ఆమెకు ధర్మ వరం చుట్టుపక్కల పిత్రార్జితంగా భూములు ఎలా వచ్చాయో కేతిరెడ్డిచెప్పాలి. భూములు ఆక్రమించే తొందర్లో కేతిరెడ్డి తప్పుచేశాడు. సర్వేనెంబర్ 908-1లో 5ఎకరాలు, 904 సీ లో 3ఎకరాలభూమి ఎక్కడిది? 40ఎకరాల భూమి ఉంటే సర్వేచేయండి.. అని మాతో అన్నాడు. ఆ భూమి ఎవరితో తాము నిరూపిం చాల్సిన పనిలేదు. అధికారులతో సర్వే చేయించితే, అక్కడ ఎవరిభూమి ఎవరిపేరుతో ఎంత ఉందో చుట్టుపక్కల రైతులే చెబుతారు. తనకింద పనిచేసే అధికారులతో సర్వేచేయించి, ఆసర్వేను ప్రజలకు లైవ్ లోచూపించే ధైర్యం కేతిరెడ్డికి ఉందా? ఎస్సీ వర్గానికిచెందిన కలెక్టర్ పై మాటలదాడి ఎందుకు జరిగిందో కూడా ధర్మవరం ఎమ్మెల్యే చెప్పాలి? నారా లోకేశ్ కేతిరెడ్డి అవినీతికి సంబంధించి చిన్నవేలే పెట్టారు .. మొత్తం చెయ్యి పెడితే పరిస్థితి ఎలాఉంటుందో ఊహించుకోండి.

బోట్ రైడింగ్ కోసం వెంకట్రామిరెడ్డి ధర్మవరం ఆయకట్టుకి నీళ్లుఇవ్వలేదు. హార్స్ రైడింగ్ లతో ధర్మవరం ఎమ్మెల్యే తానో రాజులా ప్రవర్తిస్తున్నాడు. వెంకట్రామిరెడ్డికి బోట్ రైడింగ్ అంటే చాలాఇష్టం. దానికోసం రైతులు పండించే ఆయకట్టుకి నీరుఇవ్వలేదు. రైతులు కంపచెట్లు పీకుతారు..పీకరు. దానికోసమని ధర్మవరం చెరువు ఆయకట్టుకి నీళ్లుఇవ్వరా? ధర్మవరం చెరువు నింపడానికి చంద్రబాబుగారి హయాంలో హంద్రీనీవా కాలువద్వారా నీళ్లు తెప్పించారు. రైతులు పంటల్ని కాపాడుకోవడానికి లీటర్ నీటికి దాదాపుగా రూ.20లుచెల్లిస్తున్నారు. వారిబాధకంటే తనకు బోట్ రైడింగ్ లే ఇష్టమని ఎమ్మెల్యే అనడం సిగ్గుచేటు. కేతిరెడ్డి గుర్రాల రైడింగ్ కూడా ఇష్టమంటున్నాడు. తాను ఎంత ఎమ్మెల్యే అయినా గుర్రాలపై రోడ్లపై పరిగెత్తుతూ, పెద్దాచిన్నా అనే గౌరవం లేకుండా ప్రవర్తి స్తున్నాడు. ప్రజలమధ్యలో తానో రాజులా ప్రవర్తిస్తున్నాడు. కేతిరెడ్డి అవినీతి, అక్రమాలపై టీడీపీప్రభుత్వం రాగానే నిగ్గుతేలుస్తాం.. అప్పుడు కేతిరెడ్డి స్టేలు తెచ్చుకుంటాడో.. గుడ్ మార్నింగ్ పేరుతో కార్యక్రమాలు చేస్తాడో చూస్తాం. స్టేలు తెచ్చి మేనేజ్ చేసుకోవడానికి తామేమీ వివేకానందరెడ్డి హత్యకేసులో ముద్దాయిలం కాము. స్టేలు తెచ్చుకొనేంత నాలెడ్జ్ కేతిరెడ్డికి ఉంటే, రేపు టీడీపీప్రభుత్వం వచ్చాక ఆయన ఆస్తులపై జరిపే విచారణపై స్టే తెచ్చుకోవచ్చని అన్నారు.

చైతన్యరథం

## డిగ్రీ చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు...




తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్నారై టిడిపి సెల్ వివిధ దేశాలలో ఉన్న ఎన్ఆర్ఐ లను వారి యొక్క సంస్థ అనుబంధ బ్రాంచీలను మంగళగిరిలో ప్రారంభించే విధంగా ప్రోత్సహిస్తుంది. ఆ విధంగా ప్రారంభించబడిన ఒక సంస్థలో పనిచేయుటకు అర్జెంటుగా అభ్యర్థులు కావలెను. విద్యార్హత ఏదైనా డిగ్రీ పాసైన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం వారి ప్రతిభను బట్టి నిర్ణయించబడును. ఆసక్తి గలవారు వెంటనే www.nritdp.com లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా గానీ లేదా నేరుగా తెలుగుదేశం కార్యాలయానికి గానీ వచ్చి సంప్రదించవచ్చు.

## ఘనంగా ఆలపాటి జన్మదిన వేడుకలు





మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ తెనాలి నియోజకవర్గ ఇంచార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదిన సందర్భంగా మంగళవారం గుంటూరు, తెనాలిలో ఘనంగా వేడుకలు జరిగాయి. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు తో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన

### తెనాలి లో భారీ ప్రదర్శన

అభిమానులు ఆలపాటి శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు లోని ఒక ప్రయివేటు కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం ఉదయం ఆలపాటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి కేక్ కట్ చేసి తనతో పాటు నాలుగు దశాబ్దాలుగా రాజకీయ పయనం సాగిస్తున్న ఆత్మీయుడు మాజీమంత్రి నక్కా ఆనందబాబు కు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భారీ ప్రదర్శన**

ఆలపాటి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం తెనాలిలో భారీ ప్రదర్శన నిర్వహించారు. తెనాలి శివారు నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు ఆలపాటి ప్రదర్శనగా తోడ్కొని వెళ్లారు. నగరమంతా ఆలపాటి కి అభినందనలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అనంతరం ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో అభినందన సభ నిర్వహించారు.

## ప్రజలంతా చైతన్యవంతులై అరాచకాల్ని ఎదురించాలి: గన్ని వీరాంజనేయులు



ఉంగుటూరు మండలం కైకరం పంచాయితీలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ అందరి వద్దా వారి సమస్యలను తెలుసుకుని పార్టీ ఇచ్చిన నమూనా పత్రంలో వారు చెప్పిన సమస్యలు వ్రాసుకున్న ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ కైకరం గ్రామంలో గతంలో చేసిన అభివృద్ధితప్ప కొత్తగా ఏముంది. ప్రజలంతా చైతన్యవంతులై అరాచకాలని ఎదురించకపోతే రానున్నది రావణ రాజ్యమే. జగన్ రెడ్డీ ప్రజలంతా ఎన్నికలు ఎపుడా అని ఎదురు చూస్తు న్నారు. ఎపుడెపుడు సైకో పాలన నుంచి విముక్తవుతామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రమంతా తెదెపా గాలి వీస్తుంది. నీ నవరత్నాల బడాయి ప్రజలందరికి అర్థమయ్యింది. కుడిచేత్తొ ఇచ్చి ఎడం చేత్తో దోచేస్తున్నావని ప్రజలందరికి తెలుసు. ఖాళీ స్థలాలమీద పన్ను ఏమిటి జగన్. ఇది తుగ్లక్ చర్యలు కావా అంటూ ఎద్దేవా దేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి విజయ్ కుమార్, చింతల శ్రీనివాసు, యాళ్ళ సుజీవరావు, రెడ్డి సూర్యచంద్రరావు, సిరిబత్తిన కృష్ణమోహన్, నల్లా ఆనంద్, నేకూరి ఆశీర్వాదం, కడియాల రవిశంకర్, యెగ్గిన శ్యామల, ఓగిరాల బాబూరావు, పొన్నం ప్రసాదు, బండారు మధు, సింగలూరి రామకృష్ణ మరియు స్థానిక తెదెపా నాయకులు పాల్గొన్నారు.?



## జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అంధకారం

టీ నరసాపురం మండలం, అల్లంచర్ల రాజుపాలెం పంచాయతీలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో గ్రామస్తుల వద్దకు వెళ్లి వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని వివరించి 15 అంశాలపై వారి వద్ద నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అందరూ కూడా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని " సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే" రాష్ట్రం బాగుపడుతుందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అనుభవం ఉన్న నాయకుడు, అభివృద్ధి చేయగలిగిన నాయకుడు చంద్రబాబు గారు మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తూంపాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ సర్పంచ్ నార్ని వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆచంట అనిల్, మాజీ జడ్పీటిసి నల్లూరి వెంకటచలపతిరావు, మాజీ సొసైటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శి సంస్థలపై వేధింపులు తగవు

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



దాదాపు 60 సంవత్సరాలుగా, లక్షలాది మంది ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ రిజర్వ్‌బ్యాంక్ నిబంధనలు పాటిస్తూ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న మార్గదర్శి అధినేత రామోజీరావుని 87 సంవత్సరాల వయసులో సిఐసిఐడి పోలీసులు విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేయటం వైసీపీ సర్కార్ పైశాచికత్వానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థ లక్షలాది మంది ఖాతాదారుల నమ్మకంతో సుదీర్ఘమైన ప్రయాణంలో ఎంతోమందికి లబ్ధి చేకూర్చిందన్నారు. ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది ఖాతాదారులున్న సమస్థలో ఒక్క చిన్న ఫిర్యాదు చేసిన దాఖలాలు లేనప్పటికి జగన్ ప్రభుత్వం మాత్రం మార్గదర్శిపై బురదచల్లే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఈనాడు పత్రికలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజా సమస్యల్ని ప్రస్తావిస్తున్నారని ఈ విధంగా తప్పుడు కేసులు పెట్టడం దారుణం. ఇది పత్రికా స్వేచ్ఛల్ని హరించి వేయడమే అవుతుంది. విశాఖపట్నంలో పారిశ్రామికవేత్తలతో సమ్మిట్ పెట్టి, పెట్టుబడులు పెట్టండి మీకు అన్ని రకాల సహకరిస్తామని ఉపన్యాసాలు ఇస్తూనే.. మరోవైపు పారిశ్రామికవేత్తల్ని వేధించడం, భయపెట్టడం, విడ్డూరంగా ఉంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



"కక్షసాధింపు చర్యల్లో భాగంగానే సీఐడి చర్యలు. విచారణలో తీసిన ఫోటోను జగన్ మీడియాకు ఎలా విడుదల చేశారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని గంటల తరబడి విచారణ చేయడం న్యాయమా!

- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

# సొంత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి

ప్రతి ఎన్నారై రెండు తెలుగు రాష్ట్రాలోని తమ సొంత గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జన్మభూమి రుణం తీర్చుకోవడం కోసం నాట్స్ (అమెరికా)సేవా సంస్థ ద్వారా గ్రామాల అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని నాట్స్ చైర్మన్ శ్రీధర్ అప్పసాని మరియు నాట్స్ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి నూతి హామీ ఇచ్చారు. విశాఖ నగరంలోని, పబ్లిక్ లైబ్రరీ మీటింగ్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ల ఆధ్వర్యంలో వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సర్పంచుల సంఘం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని నాట్స్ చైర్మన్ శ్రీధర్ అప్పసాని, నాట్స్ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి నూతి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ నాట్స్ సంస్థ వారిని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని గ్రామీల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరగా నాట్స్ చైర్మన్ శ్రీధర్ అప్పసాని మాట్లాడుతూ మాకు జన్మనిచ్చిన జన్మభూమి కోసం, తప్పకుండా మా సహాయ సహకారాలు అందిస్తామని, అలాగే మా నాట్స్ సంస్థ సభ్యులను కూడా ఈ విషయంలో చైతన్య పరచడం కోసం మే నెలలో జరిగే నాట్స్ సర్వసభ్య సమావేశంలో గ్రామాల అభివృద్ధి పైన ప్రత్యేకంగా ఒక సెమినార్ ను నిర్వహిస్తామని, అలాగే తెలుగు రాష్ట్రాల



గ్రామీల అభివృద్ధి కొరకు ఒక స్టాల్ ని కూడా ఆ సమావేశాల్లో ఏర్పాటు చేస్తామని . ఆ సమావేశాలకు సర్పంచులను కూడా ఆహ్వానిస్తున్నామని శ్రీధర్ అప్ప సాని ఆహ్వానించినారు. నాట్స్ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి నూతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయడం సంతోషకరమైన విషయమని. రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి మేరకు తప్పకుండా మా నాట్స్ సేవా సంస్థ ద్వారా గ్రామాల అభివృద్ధికి ఏ విధంగా సహాయ సహకారాలు అందించాలో మే నెలలో జరిగే మా నాట్స్ సమావేశాల్లో కమిటీ వారందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకొని మా జన్మభూమి రుణం తీర్చుకునే విధంగా కృషి చేస్తామని బాపయ్య చౌదరి హామీ ఇచ్చినారు.

## విలువలతో కూడిన వ్యక్తి రామోజీరావు : గన్ని కృష్ణ



విలువలతో కూడిన వ్యక్తి రామోజీనావు అని, అటువంటి వ్యక్తిపై కక్షపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఇందులో భాగమే సీఐడి విచారణ అని గుడా మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన ను విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్న రామోజీరావుపై కక్ష తీర్చుకునేందుకు మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీలో ఏదో జరిగిపోయిందని సంబంధిత కంపెనీ వినియోగదారులను గందర గోళానికి గురిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఐడిని ఉసిగొల్పిందన్నారు. రామోజీరావు మీడియా రంగంలోకి వచ్చిన తరువాత ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన అధికారపక్షానికి ఏనాడూ కొమ్ముకాయలేదనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. ప్రజల ప్రయోజ నాల కోసం పత్రికలు ఎప్పుడూ ప్రతిపక్షంగా వ్యవహరించాలన్నా నీతికి కట్టుబడి రామోజీరా వు వ్యవహరించారని అన్నారు. గతంలో ఎన్‌టిఆర్, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రు లుగా ఉన్న సమయంలోనూ కూడా రామోజీరావుకు చెందిన మీడియా ప్రతిపక్ష పాత్రనే పోషించిందని ఆయన గుర్తు చేశారు. అదే ఒరవడిని వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలోనూ, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనూ రామోజీరావు అడుగులు వేస్తున్నారని. అయితే అది జీర్ణించుకోలేకే రామోజీరావును ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేయాలనే లక్ష్యంతో నాడు వైఎస్సార్ అయినా, నేడు జగన్ రెడ్డి అయినా తమ చేతుల్లో ఉన్న వ్యవస్థలను వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## సిరివాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు రాష్ట్రంలోని నిరుద్యోగం, మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు, అత్యాచారాలు, క్షీణించిన శాంతిభద్రతలు, ధరల పెరుగుదల తప్పా అభివృద్ధి శూన్యమని, పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పెద్దాపురం మండలం సిరివాడ గ్రామంలో టీడీపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని గ్రామంలోని కుటుంబాల వద్దకు వెళ్లి వారి సమస్యలు, కష్టాలను తెలుసుకొని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ టీడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు సిరివాడ గ్రామానికి చేరుకున్నా రాజప్పకు మహిళా మణులు హారతులు పట్టి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## కాజులూరు మండలంలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం



కాజులూరు మండలంపల్లిపాలెం గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాలమేరకు ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం యూనిట్ ఇన్ ఛార్జ్ రాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ వనుం వీరబ్రహ్మం , బూత్ ఇన్ ఛార్జ్ లు శీలం కోదండరామ్ , కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొండ్రు మురళి మోహన్



రాజాం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి,మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ మంగళ వారం నాడు రాజాం మండలం దోసరి గ్రామంలో వెలసిన శ్రీ పైడితల్లి అమ్మవారి గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించి గ్రామస్థులతో కలిసి ఉత్సవాల్లో కోండ్రు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపిన వేపాడ



మండలి ఎన్నికలలో తన విజయానికి సహకరించినందుకు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవి రావు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం టిడిపి చేస్తున్న పోరాటంలో తాను కూడా పాలుపంచు కుంటానని డాక్టర్ వేపాడ తెలిపారు. అందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఈ రాష్ట్రంలో దేవుడికి కూడా రక్షణ లేదు : తెనాలి శ్రావణ్‌కుమార్



గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం హౌస్ గణేష్ గ్రామంలో ,దుండగులు 500 ఏళ్ల క్రితం నాటి పురాతన వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా దారుణం, దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నామని తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి అనేక సంఘటనలు జరిగినా, ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోవటంతో, ఇలాంటి సంఘటనలు తరుచూ జరుగుతూనే ఉంటున్నాయి. ఇప్పటికైనా జగన్ రెడ్డి మేల్కొని ఇలాంటి సంఘటన్లు జరగకుండా చూడాలి అని కోరుకుంటు నిందితుల్ని వెంటనే పట్టుకొని శిక్షించాలన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. ప్రజలకు పన్నుల భారం, యువతకు నిరుద్యోగ భారం పెరిగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు మాత్రమే రాష్ట్రాన్ని కాపాడగలరనే నమ్మకం ప్రజల్లో వుంది.

- ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## రాష్ట్రంలో నిరుద్యోగ రేటు పెరుగుతుంది : అయితాబత్తుల



రాష్ట్రంలో నిరుద్యోగ రేటు పెరిగిపోతుందని, చదువుకున్న యువత అందరూ రాష్ట్రంలో పరిశ్రమలు లేక పక్క రాష్ట్రానికి వెళ్లిపోతున్నారని అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దుయ్యబట్టారు. అమలాపురం రూరల్ మండలం కామన గరువు గ్రామం లో పార్ట్ -4 లో రాష్ట్ర జీసీ సెల్ కార్య నిర్వాహకార్యదర్శి రాజులపూడి భీముడు ఆధ్వర్యంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్రం తీసుకురాలేదని, నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరిమేసారని తెలిపారు. రాష్ట్రంలో విచ్చల విడిగా మద్యం అమ్ముతున్నారని, ఎన్నికల ముందు మద్యాని నిషేధం చేస్తానన్న ముఖ్యమంత్రి నేటికీ హామీ నెరవేర్చలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు కామన రాజు,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, అమలాపురం పార్లమెంట్ మెయిన్ కమిటీ ఉపా అధ్యక్షులు బడుగు సత్యనారాయణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంద గెద్దయ్య,మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపా అధ్యక్షులు పాలామూరి ధర్మపాల్, గున్నేపల్లి సర్పంచ్ పెద్దిరెడ్డి రాము, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు యువత ఉపా అధ్యక్షులు కాట్రూ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమపాలన సాధ్యం : వనమాడి కొండబాబు



ప్రజా సంక్షేమ పాలన కేవలం తెలుగుదేశం పార్టీతోనే  సాధ్యమని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వనమాడి కొండబాబు తెలిపారు. వైసీపీ పాలనలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి, ఇదేం ఖర్మ - మన కాకినాడకు కార్యక్రమంలో భాగంగా శసోమవారం 27 వ డివిజన్ నందు నిర్వహించి డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్ర ప్రజల ఆస్తులను దోచుకుంటున్నాడని, రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన పోయి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పాలనను తీసుకురావడానికి  ప్రజల సిద్ధంగా ఉన్నారని, జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, నిత్యవసర ధరలు మోతెక్కిస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాల్సిన ఎంతైనా ఉందని ప్రజలే వివరిస్తున్నారని తెలిపారు.

## జగ్జీవన్ జయంతిని పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ : గోరంట్ల



భారత స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని 'బాబూ జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5న వారి జయంతిని పురస్కరించుకుని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజమండ్రి స్థానిక చర్చి పేటకి చెందిన 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ గారు ఉత్సాహంగా పాల్గొనే వారు అని,కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కి పోరాడిన యోధుడు  బాబూ జగ్జీవన్ రామ్ అని గోరంట్ల అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అభిప్రా యాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించే వారు అని అంటరానితనాన్ని నిర్మూలించడా నికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొని దేశ స్వాతంత్ర్య పోరాటం లోనూ ఆయన ముందున్నారని, ఆయన నడిచిన బాట,ఆయన అనుసరించిన ఆదర్శా లు,చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసు కుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గోరంట్ల అన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఈనెల 5 వ తారీఖున తను నగరంలో అందుబాటులో ఉండ లేకపోవడం వల్ల తన తరుపున పేద మహిళలకు చీరలు అందజేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ వెంట్రపాటి వీర్రాజుకి మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తొండపాటి  క్రిస్టఫర్‌కి సూచించి వారికి చీరలు అందజేశారు.

## టిడ్కో ఇళ్ళు పూర్తి చెయ్యనివ్వడం లేదు : ఎమ్మెల్యే వేగుళ్ళ



టిడ్కో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయ్యనివ్వడంలేదని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏ రకంగా అయితే ఓటర్లను బెదిరించి వైసిపి పార్టీ కి ఓటు వెయ్యకపోతే ప్లాట్ రద్దు చేస్తామని బెదిరించారో అదే ఆలోచనతో  తోట ఉన్నారన్నారు. మంత్రిచే ప్రారంభించబడి సుమారు 6 నెలల అయినప్పటికీ ఆరోజు మొదటి ఫేజ్ లో ఉన్న సెప్టిక్ ట్యాంక్ ఏ పరిస్థితిలో ఉందో ఈ రోజు కూడా అదే పరిస్థితి కనబడుతుందని, సేపరేటుగా ఉన్న 7 బ్లాకులలో 300 చదరపు అడుగుల 336 ప్లాటులకు సంబంధించి, ఇక్కడ మిగిలిన టిడ్కో ప్లాటులకు దీనికి సంబంధం లేదు కనుక  సెప్టిక్ ట్యాంక్ మార్కింగ్ కూడా ఇచ్చేసామని మార్చి నెలాఖరుకి పూర్తి చేస్తామని ఆ రోజు స్వయంగా టిడ్కో అధికారులే చెప్పారు. ఆ పని ఎందుకు జరగడం లేదని టిడ్కో అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేయగా కాంట్రాక్టర్ రెండు నెలల నుండి ఏ పని కూడా చేయలేదని స్వయంగా అధికారులే చెప్పుచు న్నారని ఆయన అన్నారు. ఒక వైపు రాష్ట్రమంతటా రెండవ ఫేజ్ ఇళ్లను సైతం అప్పగించేస్తుంటే ఇక్కడ మాత్రం మొదటి ఫేజ్ లో 2000 ఇళ్లను కూడా ఎమ్మెల్సీ తోట అప్పగించ లేకపోయారన్నారు.

## అనపర్తి కత్తురు కాలనీలో రూ.3 కోట్లు అవినీతి : నల్లమిల్లి



అనపర్తి మండలం అనపర్తి కత్తురు కాలనీలో లబ్ధిదారులకు యిళ్ళ పట్టా స్థలాలను పరిశీలించి, ఇళ్ళ పట్టా స్థలాల పేరుతో అధికార పార్టీ చేసున్న అవినీతిని పట్టాదారులకు తెలియ చేస్తూ, అక్కడ ఉన్న పట్టాదారులు పడుతున్న ఇబ్బందులు గురించి, ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, ప్రభుత్వం నుండి ఎంత వచ్చింది అనే విషయాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ  ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రజలకి ఒక బూటకాపు వాగ్దానం చేశాడని, ఈ వేళ తీరా క్షేత్ర స్థాయిలోకి వచ్చేప్పటికి ఇప్పుడే ముగ్గురు లబ్ధిదారులతో మాట్లాడితే దాదాపు ఇళ్ళు నిర్మాణం చేసుకోవడానికి దాదాపు 11 లక్షలు ఖర్చు అవ్వడం జరిగింది కానీ వారికి ప్రభుత్వం నుండి 1.80 లక్షలు బిల్లు రావడం జరిగింది ఈ లక్ష 80 వేలు కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులకు తన పేరు  వాడుకొంటూన్నారు ఇది మాట తప్పడం మడమ తిప్పడం అంటే ఇక్కడ అనపర్తి కత్తురులో కాలనీలో 1500 ఇళ్ళులు నిర్మాణానికి మంజూరు అయ్యాయి. ఇక్కడ మరో కుంభకోణం చోటు చేసుకుంది.అనపర్తి గ్రామ పంచాయితీకి డప్పింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఏదైతే కాపవరంలో ఒక ల్యాండ్ తీసుకుని ఆ ల్యాండ్ ను డప్పింగ్ యార్డు చేయడం కోసం దానిని చాలా లోతుగా త్రవ్వడం జరిగిందన్నారు. ఇది పూర్తిగా జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు ఇళ్ళ నిర్మాణాలు చేసి ఇస్తామని చెప్పి ఈవేళ పూర్తిగా తప్పుకుని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు వాడుకొని తుతూ మంత్రంగా ఇళ్ళ నిర్మాణం చేయడం జరుగుతుందని ఆయన విమర్శించారు.

## రామచంద్రపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



రామచంద్రపురం పట్టణం 21వ వార్డులో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాలమేరకు ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్,  క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు నండూరి ఫణికుమార్, మేడిశెట్టి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి చక్రవర్తి, బళ్ళలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పంపన శ్రీనువాసరావు, ముత్యాల బాజ్జీ, కొసనా శ్రీనివాసరావు, త్రిపురారి సుబ్రహ్మణ్యం, ఈదల దొరబాబు, అనుసూరి సత్యనారాయణ, గుణ్ణం వినోద్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఎన్నికలు ఎప్పుడు జరిగినా, జగన్మోహన్ రెడ్డి ని, వైసీపీని మట్టికరిపించడానికి తెలుగుదేశం సిద్ధంగా ఉంది. టీడీపీ గురించి మాట్లాడే ముందు, పేర్నినాని వచ్చే ఎన్నికల్లో ఎందుకు పోటీచేయనంటున్నారో చెప్పాలి.

– బొండా ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు

# దెబ్బతిన్న మొక్కజొన్న పంట పరిశీలన



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమా, తిరువూరు పార్టీ ఇన్చార్జి శావల దేవదత్, మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల స్వామిదాసు, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. రాష్ట్ర మొత్తం అకాల వర్షాలు, భారీ ఈదురు గాలులకు పంటల దెబ్బతిన్నాయి. పరదాల చాటున తాడేపల్లి కొంపలో కూర్చున్న ముఖ్యమంత్రి కి ఇవేమీ కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యావల దేవదత్, జగ్గయ్యపేట నియోజక వర్గ ఇంచార్జ్ శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య, దేవినేని మాట్లాడుతూ రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించి పంటల బీమా ద్వారా మొక్కజొన్న మిరప రైతులను ఆదుకోవాలన్నారు.

# కార్మికులపై మీ ప్రతాపమా?: యరపతినేని



2019లో గురజాల ఎమ్మెల్యేగా నువ్వు గెలిచిన తర్వాత ఈ నాలుగు సంవత్సరాల్లో నువ్వు చెయ్యని పాపం ఏదైనా ఉందా? నీ ధన దాహానికి, నీ అధికార దాహానికి నీ కూతురు వయస్సు ఉన్న 8 మంది పసిపిల్లల్ని పొట్టన పెట్టుకుంది నువ్వే కదా. కనీసం అంతమంది పిల్లలు చనిపోయినా, ఎప్పుడైనా ఆ పిల్లల గురించి నువ్వు మాట్లాడావా? 11 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు నాయకుల్ని నీ అధికార దాహానికి 11 మందిని చంపావు కదా నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లల్లో. క్వారీల్లో పనిచేసిన వడ్డెర కార్మికులు కూలి అడిగారని చెప్పి ఐదుగురు వడ్డెర కార్మికుల్ని కత్తులతో పొడిచి పేగులు బయటకు లాగితే మీ అనుచరులు, దాంట్లో నీలకంఠ బాబు అనే ఒకరు చనిపోయారు కదా? 40 మంది కాళ్లు చేతులు విరగొట్టారు కదా? 80 సంవత్సరాల వృద్ధ దంపతులపై హత్యాయత్నం కేసు పెట్టారు కదా? ఫ్లెక్సీలు చించారని మైనార్టీ పసిపిల్లలను తీసుకువచ్చి పిడుగురాళ్ల స్టేషన్లో పడేసారు కదా? 9వ తరగతి చదివే పిల్లలపై అటెంప్ట్ టూ మర్డర్ కేసు పెట్టారు కదా? పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో ఒక దళితుని తోని మీ పార్టీ నాయకులు కాళ్లు పట్టించారు కదా? నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో 10 నుంచి 20 శాతం బెల్ట్ షాపుల్లో తెలంగాణ మద్యాన్ని నీ అనుచరులు అమ్ముతున్నారు కదా అని ప్రశ్నించారు.

# యువతకు ఉపాధి లేకుండా నట్టేట ముంచిన జగన్ రెడ్డి



ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేస్తున్నట్లు మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మోసపూరిత వాగ్ధానాలతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి రాష్ట్రంలో నిరుద్యోగులకు, యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకరం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఈ సందర్భంగా విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 2 లక్షల 33 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని యువకులు, నిరుద్యోగులను ఆశలపల్లికి ఎక్కించి నట్టేట ముంచారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రత్యేక హెూదా, ఉద్యోగాల విప్లం అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా హెూదాపై జగన్ రెడ్డి మాట్లాడలేదన్నారు.

# కంచి రామారావుకు ఘన నివాళి



తిరువూరు నియోజకవర్గం తిరువూరు పట్టణానికి చెందిన కంచి రామారావు గారు నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈరోజు తిరువూరు పట్టణంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు, తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్తు , రైతు సంఘం నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, స్థానిక తెదేపా నేతలతో కలిసి వారి గృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో నిబద్ధత అంకితభావంతో పనిచేసిన వ్యక్తి రామారావు అన్నారు. కంచి రామారావు లేని లోటు ఈ ప్రాంతానికి, పార్టీకి, ముఖ్యంగా మెట్ట రైతాంగానికి తీరని లోటు అన్నారు. గ్రామ సర్పంచిగా ప్రారంభమైన రాజకీయ జీవితం గల్లీ నుంచి ఢిల్లీ దాకా రాజకీయా లు నడిపిన వ్యక్తి కంచి రామారావు అని అన్నారు. రాష్ట్రం పట్ల, ప్రాంతం పట్ల ఒక చిత్తశుద్ధి క్రమశిక్షణ అంకితం ఉన్న వ్యక్తి రామారావని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



ఎమ్మెల్యే చర్చకు పిలుపు ఇచ్చి భయపడి చర్చలకు రాకుండా.. చర్చకు వస్తున గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మహమ్మద్ నసీర్ అహ్మద్ ని అరెస్ట్ చేశారు. నల్లపాడు పోలీసుస్టేషన్ తరలించారు.



## కంచి రామారావుకి నివాళి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ స్వర్గీయ కంచి రామారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి శావల దేవదత్ , తిరువూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి తదితరులు.



## మెడికల్ హెల్త్ క్యాంపు

నందిగామ పట్టణం పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు నందు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన మెగా మెడికల్ హెల్త్ క్యాంపును పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) తో కలిసి ప్రారంభించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా నందిగామలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశాం. కేశినేని ఫౌండేషన్ ద్వారా ఈ విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇబ్బందులు పోవాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను వివరించాలి. రానున్న సంవత్సర కాలంలో ఎన్నికలు జరుగుతాయి. ప్రతి ఒక్కరూ మేల్కొని ఓటు అనే ఆయుధంతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి.

- గూడూరి ఎరిక్షన్ బాబు, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి

## మొక్కపాడులో ముస్లింసోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్న డాక్టర్ కోడెల శివరామ్



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించాలని ఆ అల్లాను వేడుకున్నట్లు యువ నేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. రాజుపాలెం మండలం మొక్కపాడు గ్రామంలోని మసీదు నందు ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు యువనేత మంగళవారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మసీదు లో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లింలకు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాయని కానీ ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ముస్లింలను చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని ఎదురుచూస్తున్నారని జగన్ రెడ్డికి తమ ఓటుతో బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం మత పెద్దల ఆశీర్వచనాలు అందుకొని దీక్ష చేసిన ముస్లిం సోదరులకు పౌష్టికాహారాన్ని అందజేసి మొక్కపాడు గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కోడెల వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కి కన్నా లక్ష్మీనారాయణ నివాళి



పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజక వర్గంలోని నకిరేకల్లు మండలంలోని కుంకలగుంట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకి నివాళులర్పించిన మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ కుంకలగుంట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించిన కన్నా ఈ కార్యక్రమంలో నాగోతు శౌరయ్య ,కనుమూరి బాజీ చౌదరి, సాగి కోటేశ్వరరావు,నర్రా బాబురావు, అబ్బూరు రమేష్ , తోట శ్రీనివాసరావు ,అంచుల నరసింహారావు, గుప్తా వెంకట్రావు, సత్తెనపల్లి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెలిగ్రామ్ బాట్‌పై అవగాహన కల్పించిన మాలేపాటి



కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు,పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షు లు రసూల్ పాల్గొని పార్టీకి సంబంధించిన టెలిగ్రామ్ బాట్ ఏ విధంగా ఉపయోగించాలో, జోనల్ మీటింగ్ లో సెల్ఫ్ రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి, పార్టీ నిర్వహించే కార్యక్రమాలు ఏ విధంగా యాప్‌లో అప్లోడ్ చేయాలి తదితర అంశాల పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా సుబ్బానా యుడు మాట్లాడుతూ పార్టీ క్యాడర్ సాంఘిక మాధ్యమాలలో కూడా చురుగ్గా ఉండాలని తెలియజేశారు.

## ఓటు ఆయుధంతో వైసిపికి బుద్ధి చెప్పాలి: భూపేష్ సుబ్బరామిరెడ్డి



మైలవరం మండలం బెస్త వేముల పంచాయతీ పరిధిలోని చిన్న వెంతుర్ల గ్రామంలో "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. మొదటగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన భూపేష్‌రెడ్డి కి గ్రామ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి బాణసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులతో కలిసి సర్వమత ప్రార్థనలు నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరములుగా రాష్ట్ర ప్రజలపై చేస్తున్న అరాచక, అవినీతి,దోపిడి పాలన గురించి క్లుప్తంగా వివరిస్తూ రానున్న సంవత్సర కాలంలో ఎన్నికలు జరుగుతాయని అప్పుడు ప్రతి ఒక్కరూ మేల్కొని ఓటు అనే ఆయుధంతో ఇలాంటి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి గద్దె దింపి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే మన రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలియజేశారు. అలాగే తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేసి మీ అందరి అభిమానాన్ని చూరగొంటానని తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న అరవిందబాబు



నరసరావుపేట పట్టణంలో స్థానిక 33 వ వార్డ్ బరంపేటలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలు వివరించారు.ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ కమీషన్ల కక్కుర్తితో రాష్ట్రంలో అభివృద్ధిని సమాధి చేసి వ్యక్తిగత ఆస్తులు పెంచుకుంటూ.పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న జగన్ రెడ్డిని ఓడించి చంచలగూడ జైలుకు సాగనంపాలని చదలవాడ అరవింద బాబు ప్రజలను కోరారు. రాష్ట్ర రాజధాని ఏది అంటే చెప్పలేని దయనీయమైన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని "ఇదేం కర్మ మన రాష్ట్రానికియని" చదలవాడ ఆవేదన వ్యక్తం చేశారు.నరసరావుపేట సహజ వనరులను దోచుకొని నిజాయితీ పరులైన ప్రభుత్వ ఉద్యోగులను బలవంతపు సెలవులు పెట్టించి ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా ఓటు వేస్తే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని,అక్రమాలను వెలికి తీసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపుతానని చదలవాడ ప్రజలకు తెలిపారు. రాష్ట్రానికి పట్టిన శని జగన్‌ని, నియోజకవర్గ అభివృద్ధికి పట్టిన గ్రహణం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఓడించి చేసిన అవినీతి అక్రమాలకు శిక్ష పడేలా అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని చదలవాడ ప్రజలను కోరారు.

## ఆర్‌ఎంపీ వైద్యుడి కుటుంబానికి యువనేత డాక్టర్ కోడెల ఆర్థిక సహాయం



తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామంలో నలుగురికి వైద్యం చేసే ఆర్‌ఎంపి వైద్యులు కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం మంగళవారం రాజుపాలెం మండలం మొక్కపాడు గ్రామంలోని ఆర్‌ఎంపీ వైద్యులు కోటేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కోటేశ్వరరావు మృతికి సంతాపం తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేశారు.పార్టీ ఎప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని యువనేత డాక్టర్ కోడెల శివరాం భరోసాని చ్చారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇంచార్జులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌పై ట్రైనింగ్



నెల్లూరు టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయం లో నెల్లూరు సిటీ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు రసూల్, నెల్లూరు సిటీ నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు వినుకుల సుధాకర్ రాజు.. టెలిగ్రామ్ బాట్ ఏ విధంగా ఉపయోగించాలో క్లస్టర్ ఇంచార్జి, యూనిట్, బూత్ ఇంచార్జి లకు జోనల్ మీటింగ్ లో సెల్ఫ్ రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి. పార్టీ నిర్వహించే కార్యక్రమాలు ఏ విధంగా యాప్ లో అప్లోడ్ చేయాలి తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



నారా లోకేశ్ యువగళం పాదయాత్రను నాయకులందరూ సమన్వయంతో కలిసికట్టుగా జయప్రదం చేయాలి. నారా లోకేశ్ కు ఘనంగా స్వాగతం పలికేందుకు నాయకులు, కార్యకర్తలు, యువత, తెలుగు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలి.

– వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే

# వైసిపి ప్రభుత్వ పతనం ఖరారు: గౌరు చరితరెడ్డి



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పతనం ఖరారైందని, జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కల్లూరు 28 వ వార్డ్ లక్ష్మీపురం గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తోందో వివరించారు. అనంతరం గౌరు చరితమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి పెద్దల సూచనలతో వైసిపి నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. ప్రశ్నించేవారిపై పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాడులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. సైకో ముఖ్యమంత్రి సంక్షేమం ముసుగులో పేదల పొట్టకొడుతున్నారని చరిత రెడ్డి ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. నియంతగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలితో అన్నివర్గాలు తీవ్రంగా నష్టపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అంటే నమ్మి ఓట్లేస్తే అందరినీ నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడచిన నాలుగేళ్ళలో పాణ్యం నియోజకవర్గం పరిధిలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.

# శింగనమలలో యువగళం పాదయాత్ర రూట్‌మ్యాప్ పరిశీలన



శింగనమల నియోజకవర్గం శింగనమల మండల కేంద్రంలో శ్రీ రామస్వామి దేవస్థానంలో

యువనాయకుడు నారా లోకేష్ గారి యువగళం పాదయాత్ర సభాస్థలిని, బస చేసే ప్రాంతాలను,రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, అలంనరసానాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బండి పరుశురాం, బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, ప్రసాద్ నాయక్, అకులేడుపవన్, తదితరులు పాల్గొన్నారు

# 'ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసీపీకి బుద్ధి చెప్పాలి'



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ కోరారు. సోమవారం బిగువపల్లెలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్ట భద్రులు సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి పుట్ట గతులు ఉండవన్నారు. వైసీపీ ప్రభుత్వం అప్పు ల్లో కూరుకుపోవడంతో ఉద్యోగులకు నెలసరి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంద న్నారు. దీనికి తోడు సామాన్యులనడ్డి విరిచేవి? దంగా నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య నెలకొందని గ్రామస్థులు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆయన అధికారులకు ఫోన చేసి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఇంటికి తిరుగుతూ వైసీపీ అరాచకాలను ఎండగట్టారు.

# 12 నుంచి పులివర్తి నాని ఇంటింటి ప్రచారం



టీడీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఈ నెల 12వ తేదీ నుంచి ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో టీడీపీని బలోపేతం చేయడానికి 'మీ ఇంటి దగ్గరికి మీ పులివర్తి నాని' అనే నినాదంతో ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 12న మంగళం పంచాయతీ సప్తగిరి కాలనీ నుంచి పులివర్తి నాని ప్రచారాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని మధు మాట్లాడుతూ చంద్రగిరి కోటపై ఈసారి టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని వచ్చే ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేస్తారన్న ధీమా వ్యక్తం చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## ఘనంగా కోట్ల సుజాతమ్మ పుట్టినరోజు వేడుక

మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదినం సందర్భంగా... డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు తెలుగుదేశంపార్టీ నాయకుల ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి "కేక్ కటింగ్" చేసి కోట్ల సుజాతమ్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్ భట్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు చేపట్టిన యువగళం పాదయాత్రలో సత్యసాయి జిల్లా, రాప్తాడు నియోజకవర్గంలో (60)వ రోజు సత్యసాయి జిల్లాలో ముగించుకొని అనంతపురం జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి.



39వ రోజు ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని ఆచారి కాలనీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగదేశం పార్టీ ఇంచార్జి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి, గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఆచారి మాజీ ఎంపీటీసీ అభ్యర్థి,మార్తల వీర ప్రతాపరెడ్డి, మార్తల సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఉండెల ఓబుల్ రెడ్డి ఎక్స్ వార్డ్ మెంబర్, మనా పెద్దన్న, ద్వారకనాథ్ రెడ్డి , కుప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మార్తల వర ప్రసాద్ రెడ్డి ,ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి,ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆవుల దస్తగిరయ్యా తదితరులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



చిత్రావతి నది నుంచి ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇసుక అక్రమంగా తరలించే టిప్పర్లు ఈ రోజు కనిపించాయి. కృష్ణంరెడ్డిపల్లి వద్ద జరిగిన ముఖాముఖిలో మహిళల ఆవేదన విన్నాను. టిడిపి ప్రభుత్వం వచ్చాక సమస్యలన్నీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చాను. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం




కార్వేటినగరం మండలం, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్ రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జీ , యూనిట్ ఇంచార్జీ , బూత్ కన్వీనర్ల సమావేశం టిడిపి కార్యాలయంలో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 100 శాతం ఓటర్ మ్యాపింగ్ గురించి, అలాగే 'ఇదేం ఖర్మ' కార్యక్రమం ప్రతి బూత్‌లో నిర్వహించి టెలిగ్రాం యాప్‌లో పొందు పరచవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండలం అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్, యూనిట్ ఇంచార్జులు మేళం రవియాదవ్, తోటి రవి కుమార్, నాయకులు సుబ్బరాయులు బూత్ కన్వీనర్లు కే. సందాని, తోటి మురళి, సోమ శేఖర్ పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర పై పుకార్లను నమ్మొద్దు: జనార్దన్



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తాడిపత్రి ఈ నెల 14న బనగానపల్లె నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై మంగళవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి స్పందించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మవద్దని లోకేష్ యువ గళం పాదయాత్ర ఎప్పుడు అన్నది త్వరలోనే వివరిస్తామని పేర్కొన్నారు.

## పదో రోజుకు చేరిన కందుల పాదయాత్ర

ప్రకాశం జిల్లా తర్లపాడు మండలంలోని తాడి వారి పల్లి ఫతేపురం నాగేళ్ల మడుపు గ్రామాలలో టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర పదో రోజుకు చేరుకుంది. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లోపు వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసి తాగు, సాగు నీరు అందిస్తామన్నారు. అదేవిధంగా మార్కాపురం జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చారు.

# టిడిపిలో భారీగా చేరికలు



కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, పెనికేరు గ్రామం నుండి పలువురు సీనియర్ నాయకులు, యువకులు ఉప్పలపాటి గణేష్ చౌదరి, గొడవర్తి శ్రీనివాస్(బులుసు శ్రీను) ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. వీరికి సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలందరూ ఏకతాటి మీదకి వస్తున్నారన్నారు. కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కంచుకోటలా మారబోతుందని అన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని సత్యానందరావు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, ప్రజలకు పన్నుల భారం, యువతకు నిరుద్యోగ భారం పెరిగిందని ప్రస్తుత పరిస్థితులలో చంద్రబాబునాయుడు మాత్రమే రాష్ట్రాన్ని కాపాడగలరనే నమ్మకం ప్రజల్లో వుందని అన్నారు. ఇది గమనించిన వైసీపీ ఎమ్మెల్యేలు సైతం తెలుగుదేశం పార్టీ మద్దతు పలుకుతున్నారని తెలిపారు. వైసీపీ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ టచ్‌లో వున్నారని త్వరలో అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో వైసీపి ప్రభుత్వం ఇసుక మాఫియా, మట్టి మాఫియాను అరికట్టి, ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చడానికి అన్ని పార్టీల నుండి టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయని అన్నారు. పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, సలాది నాగేశ్వరరావు, పెనికేరు గ్రామ టిడిపి అధ్యక్షులు గొడవర్తి భాస్కరరావు, కోన శ్రీనివాస్(దత్తుడు) గోపు కిట్టయ్య, కర్రీ బ్రహ్మాజీ, గుడాల ప్రభాకర్, మునగాల రమణ, కొమ్ము నారాయుడు, కాటూరి రామకృష్ణ, దాసరి సందీప్, సలాది రాజు, మేక గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన టిడిపి ప్రముఖులు





నారా లోకేష్ పాదయాత్రలో పలువురు టిడిపి నాయకులు కలిసారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు యువగళం పాదయాత్ర చేస్తున్నకార్యక్రమం లో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని మంగళవారం మర్యాదపూర్వకంగా నారా లోకేష్‌ను కలిశారు. కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేష్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్ కలిసిన వారిలో ఉన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. వారితోపాటు కాకినాడ జిల్లా, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయం కార్యదర్శి బుర్రి సత్యనారాయణ, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్, కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తూము కుమార్ తదితరులు లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి లోకేష్ తో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగన్ రాక్షస పరిపాలనపై సమరభేరి మోగించి నేటికీ 60 రోజులుగా 760 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసి ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ పాదయాత్ర సాగిస్తున్నారని ఈ పాదయాత్ర చూసి వైసిపిలో వణుకు పడుతుందని అన్నారు.

## ఘనంగా కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు

మండల కేంద్రమైన ఆస్పరిలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలను స్థానిక గాంధీ పార్కులో తెదేపామండల అధ్యక్ష కార్యదర్శులు పరమారెడ్డి, శేషాద్రి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ యాదవ్, సతీష్ కుమార్, రాజ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు

ఆలూరులో..

మాజీ ఎమ్మెల కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు మంగళవారంఆలూరు ఆఫీసులో అట్టహాసంగా జరిగాయి. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కేక్ కట్ చేసి సుజాతమ్మకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆలూరు మండల కన్వీనర్, కార్యదర్శి తో పాటు రాష్ట్ర స్థాయి రైతుసంఘం నాయకులు, రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి, తాలూకా స్థాయి, మండలస్థాయి ఎస్సీ సెల్, బీసీ సెల్



నాయకులు అలాగే, ఐటీడీపి, టీఎన్ఎస్ఎఫ్ యూత్, నందమూరి అభిమానులు, కోట్ల అభిమానులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ధికం... దయనీయం

రాష్ట్ర ఆర్థిక స్థితి వైసీపీ పాలలో అధోగతికి దిగజారింది. 2019లో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా ఏడాది ఈ దుస్థితి పతాక స్థాయికి చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందంటే ఒట్టిపోయిన ఖజానా నింపేందుకు శాఖలను అడుక్కునే అంతగా అని చెప్పాలి. శాఖలలోని డబ్బంతా ఖజానాకు మళ్లించాలని వైసిపి సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అంతే కాదు ఈలోగా పట్టణాల్లో పన్ను బాదుళ్లను సర్కార్ మొదలుపెట్టింది. ఆస్తి పన్ను మరో 15 శాతం అదనంగా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఆస్తి పన్ను భారంతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలు మరొక 15% పెంచడంతో లబోదిబోమంటున్నారు. ఈ పెంపుపై గత ఏడాది నుంచి వివిధ సంఘాలు చేసిన అందోళనలు, ఉద్యమాలు జరిగినా వీటిని ప్రభుత్వం ఖతరు చేయకుండా పెంచిన ఆస్తిపన్ను వసూలు చేయడానికి నడుం బిగించింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పన్నులు పెంచి రాష్ట్ర ప్రజలను పీక్కోని తింటున్నారు. మరోవైపు చెత్త చెత్త పన్నును తప్పని సరి చేస్తూ ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేస్తున్నారు. వాస్తవానికి విజయవాడ గుంటూరు నగరాల ప్రజలు హైదరాబాద్ మహానగర వాసుల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రాష్ట్రంలో 2004 నుంచి 2019 వరకు ఆస్తి పన్ను ఒక రూపాయి కూడా పెరగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలతో పాటు విశాఖ మహానగరంలో నివసిస్తున్న ప్రజలపై భారీగా పన్నులు విధించి మోయలేని భారాన్ని ప్రజల నెత్తిన వేశారు. ఎలాగో చెత్త పన్నుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విలువ ఆధారిత పన్నుల విధానం మన ఒక్క రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెప్పు కోసం, జనాన్ని మరింతగా బాది అధిక ఆదాయాన్ని పొందేందుకు జగన్ సర్కార్ కు అవకాశం అంది వచ్చింది. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణవాసుల నుంచి రూ. 1235 కోట్ల వసూలు చేసిన కార్పొరేషన్లు గత ఏడాది అంటే 2021బి 22 సంవత్సరంలో రూ.1412 కోట్ల వసూలు చేయడం గమనార్హం. ప్రజలపై ఎంతో జాలి, దయ ఉన్నట్టు బిల్డప్ ఇస్తూ గతంలో ఉన్న బకాయిలను నెలాఖరులోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం మెహర్బానీ చూపించింది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అయితే తెచ్చింది కానీ తప్పనిసరని మాత్రం చెప్పలేదు. స్థానిక సంస్థలు ప్రత్యేక తీర్మానం ద్వారా గతంలోని ఆస్తి పన్ను వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీనితో అన్ని రాష్ట్రాలు పాత ఆస్తి పన్ను విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక ఏపీ మాత్రమే ఇందుకు మినహాయింపుగా ఉంది. ఎడాపెడా అప్పులు చేస్తున్న వైసీపీ సర్కార్ అవకాశం ఉన్న చోటల్లా జనాన్ని బాదేస్తోంది. కేంద్ర చట్టాన్ని జగన్ మాత్రమే తూ.చ.తప్పకుండా అమలు అమలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఈ పన్నుల బాధలతో ప్రజలు విసిగి వేసరిపోయి ఉన్నారు బుద్ధి చెప్పడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అంతే.

## మోసపోతున్న అన్నదాత

సిగ్గెందుకు లేదురా జగ్గా అంటే నల్లటి వాణ్ణి నాకెందుకు సిగ్గు' అన్నాడట వెనుకటి కొక పెద్దమనిషి. అదే విధంగా ఉంది మన ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పోకడలు. పి ఎం కిసాన్ పథకం కింద 13 వ విడత సాయంగా కర్ణాటక రాష్ట్రం లోని బెలగావిలో 27 ఫిబ్రవరి మధ్యాహ్నం దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్ల మంది అన్నదాతల ఖాతాలలోకి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పన నేరుగా రూ. 16 వేల కోట్లను ప్రధాని నరేంద్ర మోడి విడుదల చేశారు. అదే రోజు రాత్రి కల్లా దేశంలోని చాలా మంది రైతన్నల బ్యాంక్ అకౌంట్లకు డబ్బు జమపడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు 50 లక్షల మంది రైతన్నల ఖాతాల్లోకి రూ. 1000 కోట్లకు పైగా సొమ్ము జమయ్యింది. రైతు భరోసా - పిఎం కిసాన్ పథకం క్రింద దాదాపు ఇవే నిధులకు సి ఎం జగన్ మోహన రెడ్డి మంగళవారం తెనాలిలో తిరిగి బటన్ నొక్కి రూ.1090.76 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి విడుదల చేసినట్లు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. గోరంత సాయం కోసం కొండంత ప్రచారం, ఒక బహిరంగ సభ తప్ప రైతులకు ఒరిగింది స్వల్పమే. 2018 డిసెంబర్ నుండి కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం క్రింద ఏటా మూడు విడతలుగా రూ. 6 వేలు సాగు భూమి ఉన్న రైతులకు వ్యవసాయ ఖర్చుల కోసం ఇస్తోంది. తాను అధికారంలోకి వస్తే ' వైయస్ఆర్ రైతు భరోసా ' క్రింద రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 12,500/- చొప్పున ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన జగన్, అధికారం చేపట్టాక పి ఎం కిసాన్' తో కలిపి రూ. 18,500/- ఇవ్వకుండా కేవలం రూ. 13,500/- మాత్రమే ఇచ్చి రైతులను దారుణంగా మోసగించారు. సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లు దినపత్రికలలో రాష్ట్రంలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు జగనన్న లబ్ధి అంటూ పిఎం కిసాన్ క్రింద సోమవారమే తమ ఖాతాల్లోకి వచ్చిన రూ. 2 వేలు సొమ్ముకు మంగళవారం మరలా బటన్ నొక్కి హడావుడి చేస్తున్న ముఖ్యమంత్రి గోబెల్స్ ప్రచారం చూసి రైతులు విస్తుపోతున్నారు. వాస్తవానికి కేంద్ర మార్గదర్శకాల మేరకు లబ్ధి పొందలేని దాదాపు 1.72 లక్షల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ మరియు అటవీ భూముల సాగు దారులకు నాలుగో ఏడాది మూడో విడత క్రింద రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది సుమారు రూ. 90 కోట్లు. వైయస్ఆర్ రైతు భరోసా - పిఎం కిసాన్ క్రింద ఇప్పటివరకు 53.38 లక్షల రైతులకు రూ. 27,062.09 కోట్లు ఇచ్చామని ప్రభుత్వం ప్రకటన ఇచ్చింది. కాని అందులో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి ఇచ్చింది సుమారు రూ. 16 వేల కోట్లు మాత్రమే. ఇందులో కూడా దాదాపు రూ. 3,100 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సబ్ ప్లాన్ నిధుల నుండి మళ్లించారు. గత టిడిపి ప్రభుత్వం రైతు రుణ ఉపశమనం, అన్నదాతా సుఖీభవ తదితరాల ద్వారా రూ. 21 వేల కోట్లు ఖర్చు చేసి 58 లక్షల 29 వేల రైతులకు లబ్ధి చేకూర్చారు. కేంద్రం చేసిన సాయాన్ని కూడా తన ఖాతాలో వేసుకుని కోట్లు ఖర్చు పెట్టి అసత్యాలు ప్రచారం చేయడం ఎటువంటి నిజాయతీనో జగన్ మోహన రెడ్డి చెప్పాలి. ఇక ఇన్పుట్ సబ్సిడీ విషయానికి వస్తే ప్రస్తుత ప్రభుత్వం 22.22 లక్షల మంది రైతులకు రూ. 1911.78 కోట్లుఅందిస్తే , గత టిడిపి ప్రభుత్వం 40 లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్పుట్ సబ్సిడీ అక్షరాలా రూ.3759.51 కోట్లు. పంటల భీమా ప్రీమియం సొమ్ము చెల్లించకుండా చెల్లించామని అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన సమయంలో, ఆర్టీఐ సమాచారంతో అసెంబ్లీలో నేలమీద బైఠాయించి చంద్రన్న నిరసన తెలిపితే రాత్రికి రాత్రి రూ.590 కోట్లు ప్రీమియం చెల్లించిన బాధ్యత మరచిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్. తెలుగుదేశం ప్రభుత్వంలో లక్ష వరకు ఉన్న రుణాలకు సున్నా వడ్డీ పథకం, లక్ష నుండి మూడు లక్షల వరకు ఉన్న పంట రుణాలకు పావలా వడ్డీ పథకం వర్తించేది. రైతు రుణం చెల్లించేటపుడు లక్ష రూపాయల అప్పు తీసుకుంటే అసలు లక్ష కట్టేస్తే సరిపోయేది. వడ్డీ ప్రభుత్వం చెల్లించేది. వైకాపా ప్రభుత్వ హయాంలో సున్నా వడ్డీ రాయితీ లక్ష రూపాయలకే పరిమితం చేసి, పావలా వడ్డీ రద్దు చేశారు ఆర్థిక ఇబ్బందులలో ఉండి సకాలంలో రుణం తిరిగి చెల్లించకపోతే వారికి సున్నా వడ్డీ వర్తించడం లేదు. నిజానికి 2019 నుండి 2022 వరకు రాష్ట్రంలో తీసుకున్న రూ.1,46,261 కోట్ల పంట రుణాలకు సున్నా వడ్డీ క్రింద రూ.5850.44 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా ప్రస్తుత ప్రభుత్వం వెచ్చించింది కేవలం రూ.1,196.55 కోట్లు మాత్రమే. అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సున్నా వడ్డీ క్రింద రూ.1719.36 కోట్లు చెల్లించి 35 లక్షల రైతన్నలకు లబ్ధి చేకూర్చారు. ఆంధ్రప్రదేశ్ లో సున్నా వడ్డీ, పావలా వడ్డీ పథకాలు ఉంటే జగన్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని అటకెక్కించారు. రాష్ట్రంలో 85.14 లక్షల రైతులు, వీరిలో ఐదు ఎకరాల లోపు 75.5 లక్షల మంది రైతులు ఉన్నారని అంచనా. 2019 జూలై 12 న అసెంబ్లీలో ' రాష్ట్రంలో 70 లక్షల రైతు, కౌలు రైతు కుటుంబాలకు ఏడాదికి రూ. 8,750/- కోట్లు అందించబోతున్నాం. దాదాపు 16 లక్షల కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తాం. ఇంత భారీ మొత్తాన్ని ఒకే విడతలో రైతుల,చేతికి అందించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు, భారత దేశ చరిత్రలోనే ఇదో రికార్డు' అని ముఖ్యమంత్రి హెూదాలో జగన్ మోహన రెడ్డి అట్టహాసంగా ప్రకటించారు. కానీ చివరకు ఆ అట్టహాసం రైతుల పాలిట పరిహాసంగా మారింది. రాష్ట్రంలో 70 లక్షల మందికి రైతు భరోసా ఇస్తామని జగన్ రెడ్డి వాగ్దానం చేసినా ఏ ఏడాది కూడా అబ్ధిదారుల సంఖ్య 52.50 లక్షలకు మించలేదు. రాష్ట్ర స్వంత నిధుల నుండి ప్రతి ఏడాది ఇస్తామన్న రూ. 8,750/- కోట్ల సాయం కూడా రూ. 3,887/- కోట్లకు తగ్గిపోయింది. ఇక 16 లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసాను వర్తింపు చేస్తానన్న హామీ పైనా జగన్ మోహన రెడ్డి మడం తిప్పారు. వారిని సామాజిక వర్గాలుగా విభజించి దాదాపు 94 శాతం కౌలు రైతులకు మొండి చేయి చూపారు. ఇప్పటి వరకు రైతు భరోసా అందుకున్న కౌలు రైతులు సగటున ఏడాదికి లక్ష మందైనా లేరు. సుమారు 85 వేల వరకు ఉన్న దేవాదాయ, అటవీ భూముల సాగు దారులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి ఏడాదికి పూర్తి రైతు భరోసా రూ.13,500/- సాయం అందుతోంది. రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వ సాయం అరకొరగా ఉంటే పండించిన పంట సేకరణ మరో ప్రహసనంగా మారింది. ఈ క్రాప్ బుకింగ్ లో నిర్లక్ష్యం వల్ల రైతులు,తీవ్రంగా నష్టపోతున్నారు. 2019-20 ఖరీఫ్ సాగుతో పోలిస్తే 2022-23 ఖరీఫ్ లో వరిసాగు 2.13 లక్షల ఎకరాలు తగ్గినా, దిగుబడి మాత్రం గత మూడేళ్ల కన్నా ఈసారే అధికంగా ఉంది. 2019-20 ఖరీఫ్ లో 80 లక్షల టన్నుల.ధాన్యం దిగుబడి రాగా 47.84 లక్షల టన్నులను ( షుమారు 59.80%) ప్రభుత్వం సేకరించింది. ఈఏడాది ఖరీఫ్ లో 77.47 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి వస్తుందని అంచనా ఉన్నా సేకరణ లక్ష్యం 37 లక్షల టన్నులుగా నిర్ణయించి. ఇప్పటి వరకు 32.67 లక్షల టన్నుల (42.17%) ధాన్యం మాత్రమే సేకరించారు. దిగుబడి పెరిగినా గత నాలుగేళ్లతో పోలిస్తే సేకరణ ఎందుకు తగ్గుతోందనే ప్రశ్నకు ప్రభుత్వం నుంది సమాధానం లేదు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రవాణా చార్జీలను రెండేళ్లుగా చెల్లించడం లేదని ఇటీవల ఆర్బికేల్లో విస్తృత తనిఖీ నిర్వహించిన విజిలెన్స్ బృందాలు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చాయి. రైతులకు చెల్లించాల్సిన ఈ బకాయిలే దాదాపు రూ. 250 కోట్లు పైగా ఉంటాయి. ధాన్యం కనీస మద్దతు ధర బస్తాకు రూ.1,888/- రైతులకు దక్కడం లేదు. కొన్ని చోట్ల బస్తాకు రూ. 200 నుండి 300 తక్కువకు కొంటున్నారు. మరి కొన్ని చోట్ల క్వింటాల్ కు 13 నుండి 14 కేజీలు తరుగు తీసి రేటు చెల్లిస్తున్నారు.



లింగమనేని శివరామ ప్రసాద్,
ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలోని మహిళలు జగన్మోహన్ రెడ్డిపై తిరుగుబాటు చేసే రోజు దగ్గర్లోనే ఉంది. అధికార మదం తలకెక్కి పిచ్చి ప్రేలాపణలు పేలుతున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందుకున్న లబ్ధిదారులు మీకు బానిసలా. - యార్లగడ్డ సుచిత్ర



# మూడేళ్లలో రూ.3 వేలకోట్ల దోపిడీ: సోమిరెడ్డి



జగన్ మూడేళ్ల పాలనలో 3వేల కోట్ల దోపిడి జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న సిలికా దోపిడీపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. సీబీఐతో పాటు ఈడీ, ఫెమా, జీఎస్టీ, ఎన్జీటీ విభాగాలు జోక్యంచేసుకోవాల్సినంత అతిపెద్ద కుంభకోణమన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... "నెల్లూరుజిల్లా చిల్లకూరు, కోట మండలాల్లో లభించే రేర్ మినరల్ సిలికా శాండ్ తవ్వకాలకు సంబంధించి 3వేలఎకరాల్లో 78మందికి మాత్రమే లీజులు ఉన్నాయి. తెలుగుదేశం హయాం లో మైనింగ్ చట్టంప్రకారమే సిలికా మైనింగ్ జరిగేది. వారిలోమెజారిటీ లీజుదారులు వైసీపీ వారే. వారంతా గతఎన్నికలకు ముందు పార్టీ ఫండ్స్ ఇచ్చిమరీ వైసీపీలోచేరారు. టీడీపీ ప్రభుత్వం వారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిందిలేదు. సిలికాన్ మైనింగ్ పై చట్టప్రకార మే జీఎస్టీ విధించారు.

వైసీపీప్రభుత్వం రాగానే మొత్తం 3వేలఎకరాల మైనింగ్ భూమిని, 78మంది లీజుదారుల మెడపై కత్తిపెట్టి, రూ.300కోట్ల పెనాల్టీలు వేసింది. ఎవరైతే వైసీపీలోచేరి, ఆపార్టీకి 10వేలఓట్ల మెజారిటీ తీసుకొచ్చారో వారందరిపై పెనాల్టీలు వేశారు. టన్ను సిలికాపై రూ.70లుగా ఉన్న ట్యాక్స్ ను రూ.300లకు పెంచారు. కోవిడ్ ట్యాక్స్ పేరుతో రూ.200లు అదనంగా భారం మోపారు. ఒకటన్ను సిలికా రూ.100కే తీసుకుంటున్నారు.

లీజు కాలపరిమితి 5ఏళ్లు, 10ఏళ్లుఉన్నా జానానై అంటున్నారు. విజయసాయిరెడ్డి కంట్రోల్ లో జగన్మోహన్ రెడ్డి నామినీకి టన్ను రూ.100కే తీసుకుంటున్నారు. శివకుమార్ రెడ్డి కంపెనీకి 120కోట్లకు పైగా పెనాల్టీ వేశారు. మొత్తంకలిపి లీజుదారులపై రూ.300కోట్లవరకు వేశారు. సాక్షాత్తూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తమ్ముడు రాజేంద్రనాథ్ రెడ్డికి కూడా రూ.5కోట్ల పెనాల్టీ వేశారు. టన్ను రూ.700లకు, రూ.800లకు అమ్ముకుంటున్నారు.. రూ.100కు కొంటూ గొంతుమీద కత్తిపెట్టి బెదిరిస్తూ దోపిడీ మొదలెట్టారు.

ఈ 3సంవత్సరాల్లో రూ.3వేలకోట్ల సిలికాదోపిడీ జరిగింది. సేల్స్ పాయింట్ సింగిల్ పాయింట్ అయ్యాక టన్ను రూ.1485లకు అమ్ముకుంటున్నారు. జీఎస్టీమాత్రం రూ.700లు కడుతు న్నారు. దాన్ని వాషింగ్ ప్లాంట్లలో క్లీన్ చేసి, టన్ను రూ.4వేలకుపైబడి అమ్ముతున్నారు. జీఎస్టీ 50శాతంఎగ్గొడుతున్నారు. ఒక మైనింగ్ లీజుకావాలంటే 18 అనుమతులుకావాలి. అలాకాకుండా గంటల్లోనే ఏపీఐఐసీకి చెందిన 500ఎకరాల భూముల లీజుపొందారు. ప్రతి 5హెక్టార్లకు ఒక లీజు ఇచ్చేశారు. ఏపీఐఐసీ భూముల్లో సిలికా తవ్వకాలు మొదలెట్టేశారు. దానికి ఏపీఐఐసీ అడ్డుపడి, 15, 20 ఎకరాల్లో ఇల్లీగల్ మైనింగ్ ఆపేసింది. కర్నూలు జిల్లాలో లక్షలటన్నుల సిలికా తవ్వకాలకు అనుమతులు ఉన్నాయి. కానీ అక్కడి మెటీరియల్ లో క్వాలిటీ లేదు. అక్కడి అనుమతులతో నెల్లూరుజిల్లాలోని 4, 5వందల ఎకరాల ప్రభుత్వభూముల్లో తవ్వకాలు చేస్తున్నారు. జీపీఎస్ మ్యాప్ ద్వారా ఈ వ్యవహారం బయటపడుతుంది. ఇప్పుడు వెళ్లినా అక్కడజరిగే తవ్వకాలు చూడొచ్చు. విశాఖపట్నంలో పెత్తనంచేసే నెల్లూరుజిల్లా పెద్దమనిషికి సక్రమంగా సెటిల్మెంట్లు జరగలేదని ఒకవారం నుంచి తవ్విన మెటీరియల్ రవాణాచేయకుండా ఆపేశారు.

గతంలో నేవీలో పనిచేసిన వెంకటరెడ్డికే డీఎంజీ మరియు ఏపీఎండీసీ అడిషనల్ ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ మధ్యన చిత్తూరుజిల్లా మంత్రి నేరుగా కాళ్లుపట్టుకుంటున్న ఫొటోలు చూశాం. ఐఏఎస్ ఆఫీసర్లు ఇంతదోపిడీకి అనుమతిస్తూ మేంసంతకాలు పెట్టలేమని రిజెక్ట్ చేశారు. కర్నూలు అనంతపురం డీడీ మైన్స్ గా రాజశేఖర్ అనేవ్యక్తిని నియమిస్తే, వాళ్లుచెప్పినట్టు సంతకాలు పెట్టలేదని, గంటలోనే ఆయన్ని బదిలీచేయించారు. ఆయన తర్వాత మరోఅధికారిని ఒక్కరోజులో ట్రాన్స్ఫర్ చేయించారు. వాళ్లు చెప్పినట్టు సంతకాలు పెడితే ఓకే.. లేకుంటే లేదు.

మా ప్రభుత్వంలో 78మంది లీజుదారులు ఎలాంటిఇబ్బంది లేకుండా మైనింగ్ చేసుకున్నారు. వాళ్లను చీమకూడా కుట్టిందిలేదు. వాళ్లను టచ్ చేసిందిలేదు. మమ్మల్ని కాదని వెళ్లి వైసీపీ కండువాలు కప్పుకున్నవారి పరిస్థితి ఏమిటి? వందల ఎకరాలు ఉంచుకొని, 30, 40ఏళ్ల నుంచి మైనింగ్ చేస్తున్న పొనకా శివకుమార్ రెడ్డికి రూ.120కోట్లచిల్లర పెనాల్టీ ఎందుకు పడింది? మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్, ప్రస్తుతం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ గా ఉన్న ఆమెభర్త మైనింగ్ లో 40ఏళ్ల అనుభవం ఉన్నవ్యక్తి, వైసీపీలో చేరాడు. అలాంటి ఆయనకు కూడా జగనన్నఇచ్చిన గిఫ్ట్ రూ.120కోట్ల పెనాల్టీ. రూ.120కోట్ల పెనాల్టీ వేయడంతో దిక్కుతోచక సరెండర్ అయిపోయి, టన్ను రూ.100కే ఇస్తున్నారు. చట్టప్రకారం పోరాడే దమ్ము 78మంది మైనింగ్ లీజు దారులకు లేదా? వారిలో ఒక్క 5 లేదా 6గురు మా మైనింగ్ చట్టప్రకారమే మా భూముల్లో మా లీజుప్రకారమే జరుగుతోందని, మాకు న్యాయమైన రేట్ వస్తోందని చెప్పగలరా? మెజారిటీ మైనింగ్ ఓనర్స్ పై రూ.300కోట్ల పైచిలుకు పెనాల్టీలు వేశారు. నోరుమూసుకొని ఉన్నారు కాబట్టి 5శాతం వసూలుచేసి వదిలేశారు.. నోరుతెరిస్తే మొత్తం వసూలుచేస్తారు. టీడీపీప్రభుత్వంలో రాయల్టీ టన్నుకి రూ.72లు ఉంది. వైసీపీప్రభుత్వం వచ్చాక దాన్ని రూ.348 చేసింది. దానిలో కోవిడ్ ట్యాక్స్ పేరుతో రూ.200లు వేశారు. రూ.348 రాయల్టీ అం టూ ఏదీకట్టకకుండా వేలకోట్ల దోపిడీచేస్తున్నారు. జీఎస్టీ కట్టడంలేదు. ట్యాక్స్ లోనే వందలకో ట్ల దోపిడీ జరుగుతోంది. ఓవరాల్ గా రూ.3వేలకోట్ల దోపిడీ. కర్నూలు జిల్లా నుంచి 14లక్షల టన్నులకు అనుమతులు తెచ్చారు. పర్మిట్ ఒకదగ్గర..తవ్వకాలు మరోదగ్గర చేస్తున్నారు.

ఓబుళాపురం మైనింగ్ తో ఎన్నివేలకోట్లు కొట్టేశారు..ఎంతమంది జైళ్లకు పోయారు. అయినా కనువిప్పురాదా? వైసీపీ నాయకులకు సిగ్గుగాలేదా? కొన్ని కుటుంబాల నోళ్లుకొట్టి వేలకోట్లు సంపాదించి, పోయేటప్పుడు ఎత్తుకుపోతారా? ఉమ్మడిరాష్ట్రంలో సిలికా లభించేది చిల్లకూరు, కోట మండలాల్లోనే. దాన్నికూడా వదలడంలేదు. సిలికా దోపిడీ రూ.3వేలకోట్ల దోపిడీ. సముద్రతీరప్రాంతంలో అనుమతికి మించి తవ్వకాలు జరుపుతున్నారు. రెండున్నర మీటర్లు తవ్వాల్సింది.. 6, 7మీటర్లు తవ్వుతున్నారు. కాబట్టి ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) కూడా తక్షణమే జోక్యంచేసుకోవాలి. ఈ వ్యవహారంపై సాక్ష్యా ధారాలతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ గారికి లేఖరాస్తున్నాం. అవసరమైతే లీగల్ గాకూ డా ఫైట్ చేస్తాం. మాకళ్ల ఎదుట బరితెగించి దోపిడీచేస్తుంటే మేం నోరుమూసుకొని కూర్చోవడా నికి సిద్ధంగా లేం." అని ఆయన అన్నారు.

# బాబు జగ్జీవన్ రాం విగ్రహం నిర్మించాలి

## సీఎంకు లేఖ రాసిన వర్ల రామయ్య



విజయవాడ స్వరాజ్ మైదాన్‌లో డా. అంబేద్కర్ విగ్రహంతో పాటు బాబు జగ్జీవన్ రాం విగ్రహం కూడా నిర్మించాలని కోరుతూ సి.ఎం జగన్‌కు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య బహిరంగ లేఖ రాశారు. డా. అంబేద్కర్, డా. బాబు జగ్జీవన్ రాం లు దళిత కులాలకు రెండు కళ్లు లాంటి వారని, జగ్జీవన్ రాం స్మృతివనం కోసం లేఖ వ్రాయవలసి రావడం దురదృష్టకరమన్నారు. దళిత జాతిలో మాల, మాదిగ కులాలు రెండు కళ్లు అని లేఖలో పేర్కొన్నారు. ఏ ప్రభుత్వ రాయితీలైనా, సంక్షేమ ఫలాలైన ఈ రెండు కులాలను బేరీజు వేసుకుని అందించడం ఆనవాయితీ అన్నారు. చంద్రబాబు నాయుడు మాల, మాదిగ కులాలను సాధ్యమైనంత వరకు సమానంగా చూసారన్నారు. అమరావతి రాజధానిలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించాలని తలంచామన్నారు. 125 అడుగుల కాంస్య విగ్రహం, కన్వెన్షన్ సెంటర్, లైబ్రరీ, బుద్ధిస్టు ధ్యాన కేంద్రం నిర్ణయించేందుకు రూ.100 కోట్లు విడుదల చేశామన్నారు. దళితులకు రెండవ కన్ను అయిన డా. బాబు జగ్జీవన్ రాం సమతా స్ఫూర్తివనం' ఏర్పాటు కోసం రాజధానిలో 10 ఎకరాలు కేటాయించామన్నారు. స్వరాజ్ మైదాన్ లో అంబేద్కర్ విగ్రహంతో పాటు జగ్జీవన్ రాం విగ్రహం కూడా నిర్మించాలని గతంలో బహిరంగ లేఖ రాసినట్టు గుర్తు చేశారు. కానీ, ఇంతవరకు ఆ నిర్ణయం కార్యరూపం దాల్చలేదన్నారు. ఈ, మీ నిర్లక్ష్యం 'మాదిగ' వర్గాన్ని బాధిస్తుందన్నారు. జగ్జీవన్ రాం స్మృతివనం కోసం మీ ప్రభుత్వం చేసిన వాగ్దానం 'బూడిదలో పోసిన పన్నీరు'గా మాదిగలు భావించవలసిందేనా?.అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సమన్యాయం పాటించి వెంటనే బాబు జగ్జీవన్ రాం స్మృతివనాన్ని కూడా చేపట్టాలని కోరుతున్నాను. రాష్ట్రంలోని ఎస్సీ కమ్యునిటీలోని రెండు కులాలను సమానంగా చూడాలని అభ్యర్థిస్తున్నాను. ఒక వర్గాన్ని గౌరవించి, రెండో వర్గాన్ని కించపరడం సబబు కాదని లేఖలో పేర్కొన్నారు.

## మద్యపాన నిషేధంపై అధికారులతో ఒక్కసారైనా సమీక్ష పెట్టారా?: వంగలపూడి అనిత




మద్యపాన నిషేదంపై అధికారులతో ఒక్కసారైనా సమీక్ష నిర్వహించారా అని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రశ్నించారు. ప్రజా సంకల్ప యాత్రలో జగన్ మోహన్ రెడ్డి మద్యాన్ని తరమికొడతామని చెప్పారు. మద్య నిషేధం చేయకపోగా విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. కల్తే సుబ్బమ్మ అనే మహిళ గుర్తు ఉందా జగన్ రెడ్డి. దశలవారిగా మద్యపానం నిషేదం అన్నారు. మద్యాపానం నిషేదంపై అధికారులతో ఒక్కసారైనా సమీక్ష పెట్టారా? అని ప్రశ్నించారు కల్తీ మద్యంతో మహిళల తాళిబొట్టులతో వైసిపి ప్రభుత్వం ఆడుకుంటోంది. మహిళల మనోభావాలు జగన్ మోహన్ రెడ్డి దెబ్బతీస్తున్నారు అని అన్నారు. మద్యపానం నిషేదం చేసి 175 నియోజకవర్గాల్లో వైసిపి నేతలు నామినేషన్ వేసే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. సమావేశంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, దక్షిణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, గణగల్లా సత్య, ఈతలపాక సుజాత, ప్రమీల, టి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అవినీతికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలన్న రాజకీయ సంకల్పానికి ప్రస్తుతం ఎటువంటి లోటు లేదు. అవినీతిపరులు ఎంత శక్తివంతులైన వారిపై నిస్సంకోచంగా కొరడా ఝుళిపించాలంటూ సిబిఐకి పిలుపు.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# చైనా దురాక్రమణ దూకుడు

- దక్షిణ టిబెట్‌లోకి అరుణాచల్‌లోని 11 ప్రాంతాలు
- ఇటానగర్ సమీపంలోకి వచ్చిన చైనా వాదన

ఇటీవలి కాలంలో పొరుగుదేశాలకు చెందిన ప్రాంతాలను ఆక్రమించుకునేందుకుచైనా దుందుడుకుగా వ్యవహరిస్తోంది. ఒకప్పుడు సామ్రాజ్యవాద దేశమని అమెరికాను దూషించిన చైనా ఇప్పుడదే దారిలో నడుస్తూ భారత్‌కు చెందిన అరుణాచల్ ప్రదేశ్‌పై దూకుడు పెంచింది. న్యూఢిల్లీ- బీజింగ్‌ల మధ్య విభేదాలను మరింతగా పెంచేందుకు ఉద్దేశించిన చైనా అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రదేశాలను దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వారు 'దక్షిణ టిబెట్‌లో కొన్ని భౌగోళిక పేర్లను ప్రామాణికం చేస్తున్నా'రని చెప్పారు. ప్రభుత్వ నోటిఫికేషన్‌ను ఉటంకిస్తూ ప్రభుత్వ ఆధీనంలోని టాబ్లాయిడ్ గ్లోబల్ టైమ్స్ ఇలా పేర్కొంది. '11 స్థలాల అధికారిక పేర్లను మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసింది. ఇది రెండు భూభాగాలు, రెండు నివాస ప్రాంతాలు, ఐదు పర్వత శిఖరాలు సహా ఖచ్చితమైన కో ఆర్డినేట్‌లను కూడా ఇచ్చింది. రెండు నదులు, స్థలాల పేర్లు, వాటి అధీన పరిపాలనా జిల్లాల వర్గాన్ని కూడా జాబితా చేసింది. దక్షిణ టిబెటన్ ప్రాంతంలోని అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని భాగాలను జాంగ్నాన్ అని సూచించే మ్యాప్‌ను కూడా చైనా విడుదల చేసింది. ఇందులో రాష్ట్ర రాజధాని ఇటానగర్‌కు దగ్గరగా ఉన్న పట్టణం కూడా ఉంది. చైనీస్, టిబెటన్, పిన్యిన్లలో చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదివారం పేర్లను విడుదల చేసింది. పాలక కమ్యూనిస్ట్ పార్టీ మౌత్ పీస్ పీపుల్స్ డైలీ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్‌లో భాగమైన గ్లోబల్ టైమ్స్, 'ఈ స్థల పేర్లను మరింత సౌకర్యవంతంగా, ఖచ్చితంగా



గుర్తుపెట్టుకోవడానికి, గుర్తించడానికి ప్రజలకు సహాయపడే పిన్యిన్' అని పేర్కొంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి తక్షణ స్పందన లేదు. కానీ గతంలో ఇలాంటి పేరు మార్చడం, ప్రామాణీకరణ ప్రయత్నాలను భారత ప్రభుత్వం తిరస్కరించింది. 'అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటినుంచో ఉంది. ఎల్లప్పుడూ భారతదేశంలో అంతర్భాగంగానే ఉంటుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని స్థలాలకు కనిపెట్టిన పేర్లను కేటాయించడం ఈ వాస్తవాన్ని మార్చ'దని భారత విదేశాంగ ప్రతినిధి, దౌత్యవేత్త అరిందమ్ బాగ్చీ 2021లో చెప్పారు. 2017-21లో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ 'జాంగ్నాన్ ప్రాంతం' అని పిలవబడే చైనా ప్రాదేశిక వాదనలు చారిత్రక, పరిపాలనా ప్రాతిపదిక కలిగి ఉన్నాయని పేర్కొంది. పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీచేసిన జాంగ్నాన్‌లోని ప్రామాణిక భౌగోళిక పేర్ల మూడోసారి ఇది అని గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. జంగ్నాన్‌లోని ఆరు స్థలాల ప్రామాణిక పేర్ల మొదటిసారి 2017లో విడుదల చేశారు. రెండోసారి 15 స్థలాలు 2021లో జారీ అయ్యాయి. దలైలామా అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించిన కొన్ని రోజుల తర్వాత చైనా మొదటి సెట్ పేర్లను ప్రకటించింది. టిబెట్ ఆధ్యాత్మిక గురువు పర్యటనపై చైనా తీవ్ర విమర్శలు చేసింది.

## చైనా చర్యకు భారత్ తిరస్కారం



అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేరు మార్చడాన్ని భారత దేశం మంగళవారం పూర్తిగా తిరస్కరించింది. భారతదేశంలో అరుణాచల్ ప్రదేశ్ అంతర్భాగమని, విడదీయరాని భాగమని నొక్కి చెప్పింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చీ మాట్లాడుతూ 'కనిపెట్టిన పేర్లను' కేటాయించే ప్రయత్నాలు ఈ వాస్తవాన్ని మార్చలేవని స్పష్టంచేశారు. 'మేము ఇలాంటి నివేదికలు చూశాం. చైనా ఇటువంటి ప్రయత్నం చేయడం ఇదే మొదటిసారి కాదు. మేము దీనిని పూర్తిగా తిరస్కరిస్తున్నా'మని బాగ్చీ అన్నారు. ఇలా తనకు తోచిన పేర్లు పెట్టడం చైనాకు అలవాటుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

## సాంకేతిక లోపంతో హైదరాబాద్‌కు మళ్లిన ఇండిగో

మంగళవారం బెంగళూరు నుంచి వారణాసి వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో హైదరాబాద్‌కు మళ్లించారు. ప్రయాణికులను వారణాసికి తరలించేందుకు ప్రత్యామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేసినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది. బెంగళూరు నుంచి వారణాసికి వెళ్లాల్సిన ఇండిగో ఫ్లైట్ 6ఇ 897ని ముందుజాగ్రత్తగా హైదరాబాద్‌కు మళ్లించారు. సాంకేతిక లోపాన్ని గమనించిన పైలట్ ముందు జాగ్రత్తగా హైదరాబాద్‌కు మళ్లించారని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం, ఇండిగో విమానం హైదరాబాద్‌లో అవసరమైన తనిఖీలో ఉంది. ప్రయాణికుల సంఖ్య వివరాలు వెంటనే తెలియరాలేదు.

## 14 దేశాల్లో 28 మంది వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు

14 విదేశాల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న 28 మంది మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ల జాబితాను కేంద్రం సిద్ధం చేసిందని, వారిలో తొమ్మిది మంది కెనడాలో, ఐదుగురు అమెరికాలో తల దాచుకున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గత ఏడాది పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యకు ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న సతీందర్‌జిత్ సింగ్ అలియాస్ గోల్డీ బ్రార్, లారెన్స్ బిష్ణోయ్ సహా ఈ గ్యాంగ్‌స్టర్లపై హత్య, దోపిడీ, కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. మరోవాంటెడ్ గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్ అలియాస్ భాను అమెరికాలో ఆశ్రయం పొందినట్లు తెలుస్తోంది. సినీ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులపై ఉగ్రదాడులు, లక్ష్యంగా హత్యలు చేసినట్లు అయనపై ఆరోపణలు ఉన్నాయని వర్గాలు తెలిపాయి.

## భార్య, కుమారుణ్ణి హత్య చేసిన ఏఎస్ఐ

పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ మంగళవారం తన భార్యను, కొడుకును కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. అమృత్‌సర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ భూపీందర్ సింగ్ తన భార్య బల్జీత్ కౌర్, కుమారుడు లవ్‌ప్రీత్ సింగ్‌లను భుంబ్లి గ్రామంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో తన సర్వీస్ వెపన్‌తో హత్య చేసినట్లు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. సింగ్ తన పెంపుడు కుక్కను కాల్చి చంపి పారిపోయాడని పోలీసులు తెలిపారు.

## కేరళ రైలు అగ్నిప్రమాదం

కేసులో పరారీలో ఉన్న నిందితుడి స్కెచ్‌ను పోలీసులు విడుదల చేశారు. కోజికోడ్ రైలులో మంటలు చెలరేగిన ఘటనలో నిందితుడి కోసం ఇద్దరు రైల్వే పోలీసు అధికారులు నోయిడా, ఘజియాబాద్‌లకు చేరుకున్నారు. గత కొద్ది రోజులుగా అతడి కోసం గాలిస్తున్న ఏజెన్సీలు నిందితుడిని గుర్తించేందుకు స్కెచ్‌లు వేస్తున్నాయి. అయితే ప్రధాన నిందితుడిగా అనుమానిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పోలీసుల నుంచి ఇంకా నిర్ధారణ సమాచారం ఉంది. ఆ వ్యక్తి నోయిడాకు చెందిన వ్యక్తిగా ముందుగా గుర్తించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎన్ఐఏ బృందం ఆదివారం కోజికోడ్‌ని సందర్శించి, రైలు డి1 కంపార్ట్‌మెంట్‌కు నిప్పంటించిందని ఆరా తీసినట్లు మూలాలను ఉటంకిస్తూ ఏఎన్ఐ నివేదించింది.

## హింసాత్మక హుగ్లీ జిల్లాలో గవర్నర్ పర్యటన

పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద బోస్ డార్జిలింగ్ నుంచి హింసాత్మక హుగ్లీ జిల్లాను సందర్శించడానికి హుటాహుటిన బయలుదేరారు. ఆదివారం సాయంత్రం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు దిలీప్ ఘోష్, ఆ పార్టీ పుర్సురా ఎమ్మెల్యే బిమన్ ఘోష్ హాజరైన రామనవమి ఊరేగింపు సందర్భంగా రిష్రాలో ఘర్షణలు జరిగాయి. పోకిరీలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి ఎప్పటికీ అనుమతించబోమని గవర్నర్ హెచ్చరించారు. హింసాత్మక బాధిత రిష్రాను సందర్శించిన తర్వాత బెంగాల్ గవర్నర్ ఆనంద బోస మాట్లాడారు. డార్జిలింగ్‌లో జి 20 సమ్మిట్ పర్యటనను తగ్గించుకుని గవర్నర్ ఆనంద బోస్ తిరిగి కలకత్తాకు వెళ్లి నేరుగా హుగ్లీలోని రిష్రాలోని హింస ప్రభావిత ప్రాంతాలకు వెళ్లారు. గవర్నర్ బోస రిష్రా రైల్వే స్టేషన్‌కు సమీపంలోని రైలు గేట్ నంబర్ 4 పక్కనే ఉన్న సుభాస్‌నగర్ ప్రాంతానికి చేరుకున్నారు. అమిత్ జవల్గి, సీపీ



చందనంగర్ నుంచి హింసకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. రామ నవమి ర్యాలీపై ఆదివారం జరిగిన ఘర్షణల తరువాత, సోమవారం సాయంత్రం దుండగులు రైలు గేటును బద్దలు కొట్టడం, ముడి నాటు బాంబులు విసరడం, ఇటుకలతో కొట్టిన రైళ్లను నాలుగు గంటలకు పైగా స్థానిక, సుదూర రైల్వే సేవలను నిలిపివేసినప్పుడు ఈ ప్రాంతం తాజా హింసను చూసింది. రైల్వే సర్వీస్ అంతరాయం పెద్ద ఎత్తున ప్రయాణికుల అసౌకర్యానికి దారితీసింది.

## భారత్ వృద్ధి రేటుపై ప్రపంచ బ్యాంక్ షాక్

భారత దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6.3 శాతం ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. అంతకుముందు ఇది 6.6 శాతం అని అంచనా వేసిన సంగతి తెలిసిందే. తాజా నివేదికలో జీడీపీ వృద్ధి రేటు అంచనా స్వల్పంగా తగ్గింది. భారత దేశ అభివృద్ధి తాజా అంచనాలను ప్రపంచ బ్యాంకు మంగళవారం విడుదల చేసింది. వినియోగ వృద్ధి మందగించడం, బాహ్య పరిస్థితులు భారత దేశ జీడీపీ వృద్ధి రేటు తగ్గడానికి కారణాలయ్యే అవకాశం ఉందని తెలిపింది. రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతుండటం, ఆదాయంలో వృద్ధి మందగించడం వల్ల ప్రైవేటు వినియోగ వృద్ధి తగ్గే అవకాశం ఉందని తెలిపింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఫిన్లాండ్ డైనమిక్ ప్రధానిగా పేరు తెచ్చుకున్న సనా మారిన్ తాజా పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. హెూరాహెూరీగా సాగిన ఈ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ స్వల్ప ఆధిక్యంతో ముందు వరుసలో నిలిచింది. ప్రస్తుతం ఉన్న సోషల్ డెమోక్రటిక్ పార్టీ మూడో స్థానంలో ఉంది.

# గూఢచర్య బెలూన్‌పై విశ్లేషణ చేస్తున్నాం

## అమెరికా అధికారుల వివరణ

వాషింగ్టన్ - ఇటీవలి కాలంలో అమెరికా గగనతలంలో విహరించిన చైనా గూడచర్య బెలూన్ నుంచి చైనా ఏమి సేకరించిందో వాషింగ్టన్ ఇప్పటికీ అంచనా వేస్తోంది. ఈ బెలూన్ విహారాన్ని పరిశీలిస్తే అమెరికా పరిపాలనామోదయోగ్యం కాని తప్పు చేసిందని వెల్లడవుతోందని సెనేటర్ రోజర్ వికలూనర్ చెప్పారు. బెలూన్ జనవరి 28న అలాస్కా నుంచి అమెరికా గగనతలంలోకి ప్రవేశించింది. మోంటానా సహా పలు సున్నితమైన సైనిక ప్రాంతాల మీదుగా అనేక రాష్ట్రాల గుండా వెళ్ళింది. ఫిబ్రవరిలో సున్నితమైన అమెరికన్ మిలిటరీ సైట్లపైకి వెళ్లిన తన గూఢచారి బెలూన్ నుంచి చైనా ఎంత ఖచ్చితమైన గూఢచార సమాచారాన్ని సేకరించగలిగిందనే దానిపై ఇంకా అంచనా వేస్తున్నట్లు యునైటెడ్ స్టేట్స్ తెలిపింది. చైనా గూఢచారి బెలూన్ కొన్ని యుఎస్ మిలిటరీ సైట్ల గురించి ఎలక్ట్రానిక్ సిగ్నల్స్ ద్వారా సమాచారాన్ని సేకరించిందని మీడియా నివేదిక తర్వాత పెంటగాన్ నుంచి వ్యాఖ్యలు వచ్చాయి. 'ప్రస్తుతం చైనా సేకరించగలిగిన



ఇంటెల్ గురించి సరిగ్గా అంచనా వేస్తున్నాం. అయితే మేము తీసుకున్న చర్యలు ఉపగ్రహాల నుంచి వారు సేకరించగలిగిన వాటికి తక్కువ సంకలిత విలువను అందించాయని మాకు తెలుసు' అని పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనా సింగ్ ఒక వార్తా సమావేశంలో విలేకరులతో అన్నారు. దక్షిణ కరోలినా తీరంలోని అట్లాంటిక్ మహాసముద్రంలో కాల్చివేయబడటానికి ముందు అమెరికా తన అణు ఆస్తుల్లో కొన్నింటిని నిల్వచేసే మోంటానాతో సహా పలు సున్నితమైన సైనిక ప్రదేశాల మీదుగా అనేక రాష్ట్రాల గుండా వెళ్ళింది. ఇద్దరు ప్రస్తుత సీనియర్ యుఎస్ అధికారులను, ఒక మాజీ సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారిని ఉటంకిస్తూ, చైనా బెలూన్‌ను నియంత్రించగలిగిందని, తద్వారా కొన్ని సైట్లపై (కొన్నిసార్లు ఫిగర్ ఎయిట్ ఫార్మేషన్‌లను ఎగురవేస్తుంది) సేకరించిన సమాచారాన్ని తిరిగి ప్రసారం చేయగలదని ఎన్‌బిసి న్యూస్ పేర్కొంది.

చైనా సేకరించిన ఇంటెలిజెన్స్ ఎక్కువగా ఎలక్ట్రానిక్ సిగ్నల్స్ నుంచి సేకరించబడింది. ఇది ఆయుధాల వ్యవస్థల నుంచి తీసుకోబడుతుంది లేదా చిత్రాల కంటే బేస్ సిబ్బంది నుంచి కమ్యూనికేషన్లను కలిగి ఉంటుందని అధికారులు చెప్పారు. అనే ప్రశ్నలకు సమాధానమిస్తూ, అమెరికా తీసుకోగలిగిన చర్యల కారణంగా, ప్రసారం చేయాల్సిన సైట్లకు సంబంధించిన కొన్ని అంశాల ప్రసారాన్ని నిరోధించగలిగామని సింగ్ చెప్పారు. కానీ పీఆర్‌సీ (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా)కి తిరిగి ప్రసారం చేయడం, తిరిగి ఏమి ప్రసారం చేయగలిగితే ఈ సమయంలో మీ కోసం నా దగ్గర మరింత సమాచారం లేదని ఆమె చెప్పారు. గూఢచారి బెలూన్ గూఢచార సమాచారాన్ని సేకరించే పరిమిత సామర్థ్యాన్ని కలిగి ఉందని వైట్ హౌస్ విలేకరులకు తెలిపింది.

## అల్లర్లు చేస్తే అరెస్టులే: న్యూయార్క్ మేయర్



న్యూయార్క్ - అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మాన్‌హటన్ కోర్టులో హాజరుపరిచిన నేపథ్యంలో అధికారులు ఎటువంటి హింస లేదా విధ్వంసానికి అనుమతించరని న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ హెచ్చరించారు. అలాంటి ప్రవర్తనకు కారణమైన వారిని అరెస్టు చేస్తామని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం న్యూయార్క్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న న్యాయమూర్తి జువాన్ మెర్చాన్ ఎదుట హాజరయ్యేందుకు ట్రంప్ సోమవారం మధ్యాహ్నం ఫ్లోరిడా నుంచి విమానంలో బయలుదేరారు. దాంతో అడల్ట్ ఫిల్మ్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు 1.30.000 డాలర్ల హుష్ మనీ చెల్లింపులకు సంబంధించి ట్రంప్‌పై గ్రాండ్ జ్యూరీ అభియోగాలు మోపింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న మొదటి మాజీ అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచారు. న్యూయార్క్ వాసులతో పాటు రాష్ట్రం వెలుపల నుంచి వచ్చేవారిని సంయమనంతో ఉండాలని ఆడమ్స్ సూచించారు. తాము ఏ రకమైన హింసను లేదా విధ్వంసాన్ని అనుమతించమని, ఎవరైనా హింసాత్మక చర్యలో పాల్గొంటే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఆడమ్స్ ప్రత్యేకంగా కాంగ్రెస్ మహిళ మార్జోరీ టేలర్ గ్రీన్ గురించి ప్రస్తావించారు. ఆమె "తప్పుడు సమాచారం, ద్వేషపూరిత ప్రసంగాన్ని ప్రచారం చేస్తున్నారని ఆడమ్స్ ఆరోపించారు.

## డెన్మార్క్‌కు సంజయ్ షా అప్పగింత: దుబాయ్ కోర్టు

దుబాయ్ - మోసం, మనీ లాండరింగ్ ఆరోపణలపై డెన్మార్క్ అధికారులు కోరుతున్న బ్రిటిష్ జాతీయుడు సంజయ్ షా అప్పీల్‌ను దుబాయ్ కోర్ట్ ఆఫ్ కాసేషన్ తిరస్కరించింది. డెన్మార్క్ అభ్యర్థనను మంజూరు చేయడానికి దుబాయ్ కోర్ట్ ఆఫ్ అప్పీల్ తీర్పును సమర్థించింది. షా, 52, హెడ్జ్ ఫండ్ వ్యాపారి. డెన్మార్క్ అప్పగింత పిటిషన్‌కు ప్రతిస్పందనగా గతేడాది జూన్‌లో దుబాయ్ పోలీసులు అరెస్టు చేశారు. అతని అరెస్టు గురించి అటార్నీ జనరల్ దుబాయ్ కోర్టులకు పంపారు. డెన్మార్క్‌ను అప్పగించే అభ్యర్థనను దుబాయ్ కోర్టులు మొదట తిరస్కరించినప్పటికీ, అటార్నీ జనరల్ ఛాన్సలర్ ఎస్సామ్ ఇస్సా అల్ హుమైదాన్ అంతర్జాతీయ న్యాయ సహకార చట్టం ప్రకారం ఈ నిర్ణయాన్ని అప్పీల్ చేశారు. దుబాయ్ కోర్ట్ ఆఫ్ కాసేషన్ ఇప్పుడు నిందితుడిని డెన్మార్క్‌కు అప్పగించే నిర్ణయాన్ని సమర్థించింది.

## నాసా చంద్రయాన్‌లో తొలిసారి మహిళ

నాసా - ఈసారి నాసా ప్రయోగించనున్న చంద్రయాన్ జాబితాలో తొలిసారి మహిళ ఉన్నారు. మహిళతో పాటు ఈ బృందంలో ముగ్గురు పురుష వ్యోమగాములున్నారు. వచ్చే ఏడాది చివరిలో ప్రయోగించనున్న చంద్రుడిపైకి యాత్రలో పాల్గొనే జాబితాను సోమవారం నాసా ప్రకటించింది. చంద్రయానం చేసే వారిలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడియన్ ఉన్నారు. వీరిని హ్యూస్టన్‌లో జరిగిన ఒక వేడుకలో పరిచయం నాసా పరిచయం చేసింది. వారిలో వ్యోమగాములు క్రిస్టినా కోచ్, విక్టర్ గ్లోవర్, జెరెమీ హాన్సెన్, రీడ్ వైజ్‌మాన్ ఉన్నారు. నలుగురు వ్యోమగాములు నాసా ఓరియన్ క్యాప్సూల్‌ను ఎగురవేసే మొదటి వ్యక్తి. కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ లాంచ్ సిస్టమ్ రాకెట్‌పైకి 2024 చివరి కంటే ముందే ప్రయోగిస్తారు. వారు ల్యాండ్ అవ్వరు లేదా



చంద్ర కక్ష్యలోకి వెళ్లరు. కానీ చంద్రుని చుట్టూ ఎగురుతారు. ఒక సంవత్సరం తర్వాత తిరిగి భూమికి వస్తారు. మిషన్ కమాండర్ రీడ్ వైసమాన్, ఆఫ్రికన్ అమెరికన్ నావికాదళ విమానయాన విక్టర్ గ్లోవర్‌తో చేరారు.

క్రిస్టినా కోచ్ బృందంలోని మహిళకాగా సుదీర్ఘ అంతరిక్షయాన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నారు.త కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్. హాన్సెన్ మినహా అందరూ అంతరిక్ష అనుభవజ్ఞులు.

## ఆస్ట్రేలియాలోనూ టిక్‌టాక్ నిషేధం




డ్యుయిష్ వెల్లే - జాతీయ భద్రతా సమస్యల కారణంగా ప్రభుత్వ పరికరాల్లో టిక్‌టాక్‌ను ఆస్ట్రేలియా నిషేధించింది. ప్రారంభంలో చాలా ప్రభుత్వాలు ఈ యాప్‌ని యువ జనాభాతో కనెక్ట్ చేయడానికి సమర్థవంతమైన సాధనంగా భావించాయి. అనేక ఇతర దేశాల మాదిరిగానే ఆస్ట్రేలియా కూడా నిషేధాన్ని ప్రకటించినప్పుడు భద్రతా సమస్యలను ఉదహరించింది. టిక్‌టాక్ క్లెయిమ్‌లను తిరస్కరించింది. జాతీయ భద్రత దృష్ట్యా అన్ని ప్రభుత్వ పరికరాల్లో టిక్‌టాక్‌ను నిషేధిస్తున్నట్లు ఆస్ట్రేలియా మంగళవారం తెలిపింది. చైనీస్ యాజమాన్యంలోని యాప్‌పై విరుచుకుపడుతున్న పాశ్చాత్య దేశాల జాబితాలో ఇప్పుడు ఆస్ట్రేలియా కూడా చేరింది. అటార్నీ జనరల్ మార్క్ డ్రేఫస్ నిషేధం 'ఆచరణాత్మకమైనంత త్వరగా' అమలులోకి వస్తుందని, కేసుల వారీగా మినహాయింపులు, తగిన భద్రతా చర్యలతో మాత్రమే మంజూరుంటుందని చెప్పారు.

## ఈవారంలో నాటో కూటమిలోకి ఫిన్లాండ్

బ్రస్సెల్స్ - ఈవారంలో నాటో కూటమిలో ఫిన్లాండ్ సభ్యురాలు కానుంది. నాటో కార్యాలయంలో నాటో కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా నాటో సెక్రటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ విలేకరులతో మాట్లాడారు. నాటో కూటమిలో ఈవారంలో ఫిన్లాండ్ 31వ దేశంగా అవతరిస్తుందని చెప్పారు.

## క్రేన్‌ను ఢీకొని పట్టాలు తప్పిన రైలు:పలువురికి గాయాలు

ఆమ్‌స్టర్‌డామ్ - హేగ్ - ఆమ్‌స్టర్‌డామ్ మధ్య ఉన్న గ్రామమైన వూర్‌చోటెన్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రైలు ప్రమాదం జరిగింది. ముందు ఒక క్రేన్‌ను ఢీకొన్న రైలు తరువాత పట్టాలు తప్పడంతో పలువురు గాయపడ్డారు. నిర్మాణ పనుల కోసం ఆ క్రేన్ ఉంది. క్రేన్‌ను ఢీకొన్న పాసింజర్ రైల్లో మంటలు ఏర్పడ్డాయి. ఆ వెంటనే రైలు పట్టాలు తప్పింది. డజన్ల కొద్దీ గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అత్యవసర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్యాసింజర్ రైలు ముందు బండి పట్టాలు తప్పి పొలంలోకి దూసుకెళ్లిందని జీఎన్ఓ వార్తా సంస్థ తెలిపింది.

మహిళ

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఆలివ్‌నూనెలో ఉన్న యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ముఖంపై ఉన్న వాపు, యాక్నేనీ తగ్గిస్తాయి. తరచూ వాడటం వల్ల మొటిమల నుంచి పరిష్కారం దొరుకుతుంది.



# కష్టాలు దాటి రాణించింది..

తన పేరుని స్టేడియంకి పెట్టేలా ఎదిగింది



కడు పేదరికంలో పుట్టిన ఆమె ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది. ఒక్కోసారి ఒక్క పూట భోజనానికి కూడా డబ్బులు లేని పరిస్థితి. విరిగిపోయిన హాకీ స్టిక్స్‌తో సాధన చేసేది. ఎన్ని ఇబ్బదులు ఎదురైనా అనుకున్నది సాధించాలనే తపన తనను వెనుదిరగనివ్వలేదు. ఈ పేదింటి అమ్మాయి పేరుని ఒక స్టేడియంకే పెట్టడం అంటే ఆషామాషీ విషయం కాదు కదా.. ఆ అమ్మాయి ఎవరో కాదు హాకీ క్రీడాకారిణి రాణీరాంపాల్... ఆమె గతాన్ని ఈ వారం 'మహిళ' లో తెలుసుకుందాం. పద్మశ్రీ వంటి అత్యుత్తమ పురస్కారాలెన్నింటినో అందుకున్న హాకీ క్రీడాకారిణి రాణీ రాంపాల్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ఎమ్‌సీఎఫ్ రాయ్ బరేలీ హాకీ స్టేడియం పేరుని తాజాగా 'రాణీస గర్ల్స్ హాకీ టర్ఫ్'గా మార్చారు. ఒక స్టేడియంకి ఇలా క్రీడాకారిణి పేరుని పెట్టడం ఇదే మొదటిసారి. హరియాణాకు చెందిన రాణి 15వ ఏటనే జాతీయస్థాయి మహిళా హాకీ జట్టులో అతి పిన్నవయస్కురాలైన క్రీడాకారిణిగా నిలిచింది. దేశం తరపున 250 అంతర్జాతీయస్థాయి పోటీల్లో తన సత్తా చాటి, 134 గోల్స్ సాధించింది. 2017లో విమెన్స్ ఆసియా కప్ కైవసం చేసుకొన్న భారతీయ మహిళా హాకీ టీంలో ఈమె ఒకరు. కెప్టెన్‌గా ఎన్నో విజయాల్ని సాధించింది.



'నా సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. ఇలాంటి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న తొలి మహిళాక్రీడాకారిణి కావడం గర్వంగా ఉంది. ఈ విజయాన్ని జట్టుకే అంకితమిస్తున్నా. రాబోయే క్రీడాకారిణులకు ఇదెంతో స్ఫూర్తినందిస్తుంది' - రాణీ

హెల్ప్ డెస్క్

## అందాన్ని పెంచే ఆలివ్ నూనె

సూపర్‌మార్కెట్లలో ఈ నూనె లైట్, ప్యూర్, వర్జిన్, ఎక్స్ట్రా వర్జిన్ అని మూడు రకాలుగా దొరుకుతుంది. చర్మానికి ఉపయోగించేందుకు ఎక్స్ట్రా వర్జిన్ నూనెను ఎంచుకోవాలి. ముఖంపై పేరుకున్న హానికారక కాలుష్యం, దుమ్మును తొలగించేందుకు మంచి క్లెన్సర్‌లాగా పనిచేస్తుంది. రెండు చెంచాల ఆలివ్‌నూనె తీసుకొని దూదితో ముఖం మొత్తం రాయాలి. ఎలాంటి చర్మం వారికైనా ఇది చక్కగా పనిచేస్తుంది. పదినిమిషాల తర్వాత కడిగేస్తే సరి. రెండు చెంచాల ఆలివ్‌నూనెలో అరచెంచా నిమ్మరసం కలుపుకోవాలి. దీంతో మేకప్ తొలగిస్తే చర్మానికి హాని కలగకుండా ఉంటుంది. అలాగే ఆలివ్‌నూనెలో కొద్దిగా కలబంద గుజ్జుని కలిపి మేకప్ తీసేసినా చర్మానికి తేమను అందిస్తుంది. దాంతో ముఖంపై దద్దుర్లు రాకుండా ఉంటాయి. ఈ నూనె నేరుగా మొటిమలు ఉన్న ప్రాంతంలో దూదితో రాసుకోవాలి.

## బీట్'రూట్ సలాడ్'తో మెరుగైన ఆరోగ్యం

హెల్దీ ఫుడ్

బీట్'రూట్'లో విటమిన్ సి, పొటాషియం ఫోలిక్ యాసిడ్'లు పుష్కలంగా వుంటాయి. అంతేకాదు.. రక్తాన్ని శుభ్రపరిచే లక్షణాన్ని కలిగి వుండటంతోబాటు క్యాన్సర్ కారక కణాలను వృద్ధి కాకుండా నిరోధిస్తుంది. గుండె సంబంధిత వ్యాధులను నిరోధించడంలోనూ ప్రత్యేక పాత్రను పోషిస్తుంది. ఇన్ని ఆరోగ్య లక్షణాలతో కూడిన ఈ బీట్'రూట్'ని ఆహార వంటకాల్లో కలిపి తీసుకుంటే ఎంతో శ్రేయస్కరం.

కావాల్సిన పదార్థాలు : కప్పు బీట్'రూట్ తురుము, టీ స్పూన్ టమోటా తరుగు, టీ స్పూన్ నిమ్మరసం, టీ స్పూన్ కొత్తిమీర తరుగు, పోపుకి తగినంత ఎండుమిర్చి, కొద్దిగా నూనె, కొద్దిగా ఆవాలు, కొద్దిగా జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు

ఒక పాత్రలో ముందుగానే చేసిపెట్టుకున్న బీట్'రూట్ తురుమును తీసుకుని.. అందులో తగినంత టమోటా తరుగుతోబాటు కొత్తిమీర తరుగు వేసి.. బాగా కలియబెట్టాలి. అనంతరం అందులోనే కొద్దిగా రుచికి తగినంతగా నిమ్మరసం, ఉప్పు వేసి.. మరోసారి కలుపుకోవాలి. మరోవైపు ఒక పాన్'లో కొద్దిగా నూనె వేసి వేడి చేసుకోవాలి. వేడయ్యాక అందులో ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి తదితర పదార్థాలు వేసి.. పోపు చేసుకోవాలి. చివరగా ఈ పోపు మిశ్రమంలో ఇదివరకే చేసి పెట్టుకున్న బీట్'రూట్ మిశ్రమాన్ని వేసి కలుపుకోవాలి. అంతే! బీట్'రూట్ సలాడ్ రెడీ!



హెల్ప్ డెస్క్

## ఈ చిట్కాలు పాటిస్తే వంటింట్లో సమయం ఆదా..

వారంలో ఏం వండాలనుకుంటున్నారో దానికి తగ్గట్లు సామగ్రినంతా ఒకేసారి కొనుగోలు చెయ్యాలి. ఇలా ప్రణాళిక వేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది. ఎక్కువగా.. ఇడ్లీ, దోసె లాంటి వాటికి వారానికి సరిపడా పిండి సిద్ధం చేసి పెట్టుకుంటే సరి. అలా అయితే ఉదయాన్నే కంగారు లేకుండా టిఫిన్ చేయొచ్చు. సాయంత్రం వేళ పిల్లలు ఆకలి వేస్తుందన్నా తేలికగా స్నాక్స్ చేసి పెట్టొచ్చు. స్టాక్ ఉండేలా.. నూడుల్స్, మసాలా ఓట్స్, పోహా వంటి వాటిని డబ్బాల్లో ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉంచే కార్న్‌ఫ్లేక్స్, పండ్ల సలాడ్‌లు, డ్రైఫ్రూట్ షేక్‌లవంటివాటిని ఉదయం అల్పాహారంగా ఎంచుకుంటే పని తేలిక అవుతుంది. టెక్నాలజీతో.. కొత్త సాంకేతికతతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయి. వాటిని ఉపయోగించి తొందరగా పని ముగించేయొచ్చు. చాకుతో కూరగాయలు తరిగితే కొంత ఆలస్యమవచ్చు. బదులుగా చాపర్‌ని వాడితే పని సులువవుతుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



నేను ఎప్పుడూ ట్రెండ్ గురించి ఆలోచించలేదు. ఇంకా మాస్ మూవీస్ చేయమంటున్నారు. కానీ నేను నానినే. నా తరహా చిత్రాలను వదులుకోను. నెక్స్ట్ ఆరేళ్ల పాపకు తండ్రి పాత్రలో నటించే సినిమాను ఎంచుకున్నా. అన్ని తరహా చిత్రాల్లో నటించాలని ఉంది. - నాని



27

సుమారు 27 ఏళ్ల తర్వాత 'భారతీయుడు' సినిమా సీక్వెల్ 'భారతీయుడు 2' కోసం కమల్‌హాసన్, శంకర్ మళ్లీ కలిశారు.



## వెంకీ సరసన జెర్సీ హీరోయిన్?

'జెర్సీ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది శ్రద్ధా శ్రీనాథ్. భావోద్వేగభరితమైన పాత్రలో చక్కటి నటనతో అందరిని మెప్పించింది. ఆ సినిమా తర్వాత తెలుగులో ఈ భామకు ఆశించిన అవకాశాలు రాలేదు. తాజా సమాచారం ప్రకారం ఈ సొగసరి తెలుగులో మరో భారీ ఆఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే॰॰వెంకటేష్ కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో 'సైంధవ్' పేరుతో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిస్తున్న ఈ సినిమా ప్రచార చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ చిత్రంలో రుహానీ శర్మ కథానాయికగా నటిస్తున్నది. కథానుగుణంగా ఈ సినిమాలో రెండో నాయికకు కూడా చోటుందట. ఇందుకోసం శ్రీనాథ్‌ను సంప్రదించగా ఆమె అంగీకరించిందని తెలిసింది. త్వరలో ఈ భామ సినిమా సెట్స్‌లో జాయిన్ కానుందని సమాచారం.



## అంచనాలు రెట్టింపు చేస్తున్న ఎన్టీఆర్ 30

'జనతా గ్యారేజ్'తో క్రేజీ కాంబోగా నిలిచారు హీరో ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ. ఇప్పుడు వీరిద్దరు ఎన్టీఆర్30 (వర్కింగ్ టైటిల్) కోసం కలిసి పని చేస్తున్నారు. ఈ మేరకు గతేడాది విడుదలైన ఓ వీడియో అభిమానుల్లో అప్పటి వరకూ ఉన్న అంచనాల్ని రెట్టింపు చేసింది. అందులోని "అప్పుడప్పుడు ధైర్యానికి కూడా తెలియదు.. అవసరానికి మించి తను ఉండకూడదని. అప్పుడు భయానికి తెలియాలి. తను రావాల్సిన సమయం వచ్చిందని. వస్తున్నా..." అంటూ ఎన్టీఆర్ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్, అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం అదుర్స్ అనిపించాయి. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 1న ప్రారంభమైంది. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన జాన్వీ కపూర్ సందడి చేయనుంది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## మళ్లీ టాప్ ర్యాంక్‌కు జొకోవిచ్

నొవాక్ జొకోవిచ్ తిరిగి టాప్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. తాజాగా ర్యాంకింగ్స్‌లో సమీప ప్రత్యర్థి అల్కారజ్ కంటే 380 పాయింట్లు ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచాడు.జొకోవిచ్ 7,160 పాయింట్లు సాధించగా, అల్కారజ్ 6,780 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో నిలిచాడు. మియామి ఓపెన్ సెమీస్‌లోనే అల్కారజ్ ఓటమితో జొకోవిచ్ అగ్రస్థానం చేరాడు. స్టెఫనాస్ 5,770 పాయింట్లతో మూడో స్థానంలోనే కొనసాగుతున్నాడు. కాగా డేనియల్ మెద్వెదెవ్ 5,150 పాయింట్లతో నాలుగు, కాస్పర్ రూడ్ 5,005 పాయింట్లతో అయిదో స్థానంలో నిలిచారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

రాజస్థాన్ x పంజాబ్
(రా.7.30 నుంచి)

# ప్రపంచకప్ కొట్టిన సిక్స్
## ఆ బంతి పడిన సీటుకు ధోనీ పేరు



2011 వన్డే వరల్డ్ కప్‌ను ఇండియా గెలిచిన విషయం తెలిసిందే. ఆ టోర్నీ ఫైనల్లో కెప్టెన్ ధోనీ కొట్టిన సిక్సర్ కూడా అందరికీ గుర్తుండిపోయే విషయమే. అయితే ఆ బంతి వెళ్లి వాంఖడే స్టేడియంలో ఓ సీటుపై పడింది. ఆ సీటుకు ఇప్పుడు ధోనీ పేరును పెట్టనున్నారు. ముంబై క్రికెట్ సంఘం ప్రెసిడెంట్ అమోల్ ఖేల్ ఈ విషయాన్ని తెలిపారు. ఆ నాటి ఫైనల్లో లంక బౌలర్ కులశేఖర్ వేసిన బంతిని .. ధోనీ తనదైన స్టయిల్‌లో విన్నింగ్ షాట్ కొట్టాడు. సిక్సర్ వెళ్లిన ఆ బంతి.. ఓ సీటుపై పడింది. ఆ సీటుకు ధోనీ పేరు పెట్టాలని ఫిక్స్ అయినట్లు అమోల్ ఖేల్ తెలిపాడు. పేరు ఆవిష్కరణ కార్యక్రమం కోసం ధోనీని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వాంఖడే స్టేడియంలో కొన్ని స్టాండ్స్‌కు సచిన్, గవాస్కర్, విజయ్ మర్చంట్ పేర్లు ఉన్నాయి. కొన్ని గేట్లకు ఉమ్రిగర్, వినూ మన్కడ్ పేర్లు పెట్టారు. వన్డే వరల్డ్ కప్ గెలిచి 12 ఏళ్ల అయిన సందర్భంగా ధోనీ కూడా ఆ ఫైనల్‌కు చెందిన కొన్ని విషయాలను గుర్తు చేసుకున్నాడు. ఆ ఫైనల్లో చివరి 20 నిమిషాలు అద్భుతంగా ఫీలైనట్లు చెప్పాడు. ఇక.. ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అత్యుత్తమ ఫీలింగ్ ఏంటని ధోనీని అడిగితే విభిన్నంగా స్పందించాడు. తనకు అత్యుత్తమ క్షణాలు.. చివర్లో కొట్టిన సిక్స్ కాదని తెలిపాడు. "శ్రీలంకపై ఫైనల్‌లో విజయం సాధించడానికి ఓ పావు గంట ముందు నుంచే బెస్ట్ ఫీలింగ్ ఏంటో అనుభవించా. అప్పటికే మేం మంచి భాగస్వామ్యం నిర్మించి ఉన్నాం. విజయానికి ఎక్కువ పరుగులు చేయాల్సిన అవసరం కూడా లేదు. అప్పటికే వందేమాతరం అంటూ స్టేడియంలో అభిమానులు పాడటం ప్రారంభించారు. అవే నాకు అత్యుత్తమ క్షణాలుగా అనిపించాయి' అంటూ ధోనీ తన దేశభక్తిని చాటుకున్నాడు.



మాజీమంత్రి భూమా అఖిల ప్రియకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన టీటీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంధ్యపోగు రాజశేఖర్.



మాజీ మంత్రి కే.విజయ రామారావు సంతాప సభ, జన్మదిన వేడుకలు ఖాజా మెన్షన్ లో మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమం బి.యన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మాజీ మంత్రి కృష్ణ యాదవ్ తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ , తెలుగుదేశం మల్కాజిగిరి నియోజకవర్గం కో. ఆర్డినేటర్ చిత్రాల సంతోష్ సాగర్ మాజీ కార్పొరేటర్స్, సయోధ్య బాబు, హేమలత వినోదా యాదవ్ , బాలాజీ గోస్వామి,రాజ్ కుమార్ గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



కూకట్ పల్లి నియోజకవర్గం లో



మెదక్ నియోజకవర్గం వెంకటాపూర్ గ్రామంలో



నందిమళ్ళ అశోక్ ఆధ్వర్యంలో..



నారాయణపేట నియోజకవర్గంలో



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లందకుంట మండలంలో



అశ్వారావుపేట నియోజకవర్గం మర్రిగూడెం పంచాయతీలో




మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం లో